# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 27 ❖ Issue - 12 ❖ September 2020



# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


**Volume-27 Issue-12**
**September 2020**


*


*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com


*


The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.





*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Immediate Past President*
**Satish Vemana**
(703) 731-8367

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493


*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya**
(203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852







**B ackpack Donation for Needy Kids** 16




**Face Shields, Food Cans & Masks Distribution** 15



**2020 కాంగ్రెషనల్ గోల్డ్‌మెడల్ విజేతలు** 20

**తానా సహకారంతో నిత్యావసరాల అందజేత** 14





**TANA Mid Atlantic Online Chess Tournament** 22



**TANA Team Distributed Masks & Handgloves** 17


## ఇంకా...


Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
TANA Foundation Chairman Message ... 13
TANA Will & Trust Webinar ... 18
TANA-NW Portland Pizza Donation ... 19
TANA Chess Summer Camp 2020 ... 21
TANA Art Summer CCamp 2020
*For Ages 8-10* ... 24
*For AAges 11-15* ... 26

**తానా ఫోటోగ్రఫీ కవితల పోటీల బహుమతి కవితలు**
పాలేలుగా - బండ్ల మాధవరావు ... 30
వాడు - సింధు రావులపాటి ... 31
పట్టేయ్ తూర్పాల - కె.వి. మన్‌ప్రీతం ... 32
**కథ**
బ్రహ్మర్షి
- యండమూరి వీరేంద్రనాథ్ ... 34
కొసరిపాటల కొసరాజు
- చంద్రహాస్ ... 44
**వంశీ పాలమారిన జ్ఞాపకాలు**
లైబ్రరీ మాష్టారు ... 56
మెల్లగా మేల్కొన్న టాలీవుడ్
- శ్రీ అట్లూరి & జలపతి ... 64
**సినిమా రివ్యూ**
'వి' - శ్రీ అట్లూరి ... 66



## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులందరికీ అభినందనలు!

తెలుగు సాహిత్యానికి ఇదొక సంధి కాలం. తెలుగులో పాఠకులు తగ్గిపోతున్నారని పత్రికలు ఘోషిస్తాయి. పత్రికలే లేవని ప్రజలు వాపోతారు. ఇది విత్తు ముందా? చెట్టు ముందా సమస్య.

కరోనా పేరు చెప్పి అచ్చు పత్రికలన్నీ ఆగిపోయాయి. ఇహ మిగిలింది వెబ్ పత్రికలు మాత్రమే! అచ్చు పత్రికల్లా వీటికి స్థలాభావం సమస్య లేదు. చాలా పత్రికలు సాహిత్యానికి పెద్ద పీట వేయవు. మొక్కుబడికి ఒక కథా, లేదంటే రెండూ వేసి చేతులు దులుపుకుంటున్నాయి.

కరోనా తగ్గి మామూలు జనజీవనం ప్రారంభమైనా, మరలా అచ్చు పత్రికలు పుంజుకుంటాయన్న ఆశైతే లేదు.

భాష మనుగడకి సాహిత్యం అవసరం. అందుకే పుస్తకాలు కొనుక్కోవాలి.

ఒక సినిమా టిక్కెట్టుతో కనీసం నాలుగు పత్రికలు కొనుక్కోవచ్చు.

అయినా సాహిత్యం మనకి పట్టదు. కానీ అందరూ తెలుగుభాష చచ్చిపోతోందంటూ గగ్గోలు పెడతారు. పత్రికలూ అదే పాట పాడతాయి.

ప్రస్తుతం అందరూ విచ్చలవిడిగా బయటకెళ్ళే సందర్భం కాదు కనుక, కరోనా తగ్గగానే పత్రికలు మామూలు స్థితికి వస్తాయని ఆశిద్దాం.

తెలుగువారికి సినిమా దర్శకులు వంశీ చిరపరిచితులే! గత రెండేళ్ళుగా స్వాతి వారపత్రికలో 'పొలమారిన జ్ఞాపకాలు' శీర్షికన ఆయన అనుభవాలు రాస్తున్నారు.

ఈ నెల నుండీ తానాపత్రికలో వేయడానికి ఆయన అనుమతించారు.

వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

PRESTIGIOUS GATED COMMUNITY BY
INDU INFRA PROJECTS
# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.




Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

Member CREDAI

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net



**JAYASEKHAR TALLURI**
*President*

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యకర్తలకీ అందిరికీ నమస్కారం!

ఏ సంస్కృతికైనా భాషే ఊపిరి. సంగీతభాషగా అన్వయింపబడే తెలుగుభాష తియ్యదనం గురించి ప్రత్యేకంగా వివరించనవసరం లేదు.

ఈ నెల రెండో వారంలో పాఠశాల తరగతులు మొదలయ్యాయి.

దాదాపు వెయ్యికి పైగా రిజిస్ట్రేషన్లు వచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల టీమ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. ఇక నుండి పాఠశాల పూర్తిగా తానా అధ్వర్యంలో జరుగుతుంది.

కోవిడ్ నిర్బంధం వలన చాలా సాహిత్య కార్యక్రమాలు జూమ్ ద్వారా నిర్వహిస్తున్నాము. వీటికి విశేష స్పందన రావడం సంతోషం.

ఈ కోవిడ్ విపత్కర సమయంలో మీరూ కుటుంబసభ్యులని క్షేమంగా చూసుకోమని నా విన్నపం. ముఖ్యంగా పెద్దవారిని.

ప్రతీ ఏటా ఇండియాలో నవంబరు నెలలో జరిగే బాలోత్సవం ఈసారి అమెరికాలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పదహార్లేళ్లలోపు పిల్లలందరూ పాల్గొంటారు. ఇందులో తొమ్మిది అంశాల్లో పోటీలు జరుగుతాయి. ఈ పోటీలో విజేతల్ని న్యాయనిర్ణేతలే కాకుండా పబ్లిక్ ఒపీనియన్ ద్వారా కూడా ఎంపిక చేస్తారు. విజేతలకి విశేషమైన బహుమతులుంటాయి.

ఈ కోవిడ్ మహమ్మారి సోకకుండా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోండి. పాటించవలసిన నియమాలన్నీ పాటించండి.

మరలా వచ్చే నెల కలుసుకుందాం.

ధన్యవాదాలతో...

మీ
జయ్ తాళ్లూరి

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vemana**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*




**Harish Koya**
*Chairman*
*Board of Directors*



**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Suresh Kakarla**
*Appalachian*


**Anil. C. Uppalapati**
*Capital*


**Sambaiah Dodda**
*DFW*



**Satish Chundru**
*Mid-Atlantic*


**Vijay Krishna Chilmakur**
*Midwest*


**Koteswara Rao Kandukuri**
*New England*


**Raja Kasukurthi**
*New Jersey*


**Sumanth Ramsetti**
*New York*


**Kiran Duggirala**
*North*


**Saivinodh Thotakura**
*North Central*


**Devendra R Lavu**
*North West*


**Rajanikanth Kakarla**
*Northern CA*


**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*


**Naveen Kalagara**
*Rocky Mountains*


**Kiran Gogineni**
*South East*


**Sridhar Talluri**
*South Central*


**Murali Talluri**
*South West*


**Suresh C. Kandepu**
*Southern CA*

# **TANA** BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021




**Niranjan Srungavarapu**
*Chairman*




**Ravi Mandalapu**
*Secretary*



**Sasikanth Vallepalli**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*




**Bhakta Balla**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*




**Sivaram Yarlagadda**
*Trustee*



**Viswanatha Nayunipati**
*Trustee*




**Rao Yalamanchili**
*Trustee*



**Venkata R Yarlagadda**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



**నిరంజన్ శృంగవరపు**
తానా ఫౌండేషన్ ఛైర్మన్

# తెలుగు పండుగలు... తానా కార్యక్రమాలు

తెలుగువారు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే తెలుగుపండుగల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు అమెరికాలోనూ, తెలుగు రాష్ట్రాల్లోనూ భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. కోవిడ్ 19 విపత్కర వేళలోనూ మనలో భక్తిభావం తగ్గలేదని నిరూపితమైంది. అలాగే తెలుగుభాష పండుగను కూడా ఇటీవల తెలుగువారంతా ఘనంగా జరుపుకున్నారు. తానా కూడా ఈ తెలుగు భాషా పండుగను వైభవంగా నిర్వహించింది. తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించింది. అంతర్జాల వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తానా అంతర్జాల వేదికగా నిర్వహించిన తానా స్వాతంత్ర్య భారతి సాహిత్య హారతి కార్యక్రమంలో దాదాపు 74 మంది సాహితీవేత్తలు పాల్గొని వచన కవిత్వం, గేయ కవిత్వం, పద్య కవిత్వం, గజల్స్, పాటలాంటి వివిధ ప్రక్రియలతో భరతమాతకు సాహిత్య హారతి పట్టారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు తానాకు మంచి ఇమేజ్‌ను తీసుకు వస్తున్నాయి.


తానా ఆధ్వర్యంలో చిన్నారులకు తెలుగుభాషను నేర్పించే 'పాఠశాల'ను ఇప్పుడు వివిధ రాష్ట్రాలకు విస్తరించడం జరిగింది. దాదాపు 25 రాష్ట్రాలలో 50 కేంద్రాల ద్వారా తెలుగుభాషను నేర్పించే సౌకర్యాన్ని తానా పాఠశాల ద్వారా కల్పించింది. తెలుగుభాష పరిరక్షణలో భాగంగానే తానా ఈ పాఠశాల కేంద్రాలను వివిధ చోట్లకు విస్తరిస్తోంది. అందరూ ఈ పాఠశాల కేంద్రాల ఏర్పాటులోనూ, చిన్నారులను చేర్పించడంలోనూ ముందుకు రావాలని కోరుతున్నాను.

తానా ఫౌండేషన్ కూడా తెలుగు భాషాసేవ చేస్తూనే, మరోవైపు కోవిడ్ 19 సహాయ కార్యక్రమాలను నేటికీ కొనసాగిస్తోంది. ఇటీవల అద్దంకి మండలం దేవునికొండ గ్రామంలో సేవాకార్యక్రమాలను నిర్వహించింది. రెండు వారాలకు సరిపడా నిత్యావసర వస్తువులను గ్రామస్థులకు పంపిణీ చేయడం జరిగింది. విజయనగరం జిల్లాలో కూడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఇలాగే వివిధ చోట్ల సేవా కార్యక్రమాలను సభ్యుల సహకారంతో కొనసాగిస్తున్నాము.


తానా కార్యక్రమాలతోపాటు, తానా ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అనుక్షణం సహాయపడుతున్న దాతలకు, సభ్యులకు, వలంటీర్లకు అందరికీ అభినందనలు...

ధన్యవాదాలతో...
**నిరంజన్ శృంగవరపు**

# తానా సహకారంతో నిత్యావసరాల అందజేత




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), ధేనువకొండకు చెందిన ప్రవాస భారతీయుడు నలజల నాగరాజు సహకారంతో గ్రామస్థులకు రెండు వారాలకు సరిపడా నిత్యావసరాలు అందజేశారు. పునరావాస కాలనీ బలరామకృష్ణపురంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. కేశవరావు నేతృత్వంలో కందిపప్పు, నూనె, చింతపండు, కారం, పంచదార, ఉప్పు, మినగుళ్లు, ఉల్లిపాయలు, పసుపు, గోధుమపిండితో కలిపిన సంచులు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ నాగినేని రామకృష్ణ, జొన్నలగడ్డ గోపి, తుళ్లూరి వెంకటేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ, నాగరాజు కృషితో గత ఏడాది వ్యవసాయ









కిట్‌లు, పాఠశాలకు అవసరమైన పరికరాలను అందించారని, ఇప్పుడు కరోనాతో ఉపాధి కోల్పోయిన 180 కుటుంబాలకు నిత్యావసరాలు అందించడం అభినందనీయమన్నారు. చరవాణిలో ప్రవాస భారతీయుడు నాగరాజు మాట్లాడి, తానా కార్యవర్గం జయశేఖర్ తాళ్లూరి, ఎస్. నిరంజన్, రవి పొట్లూరి ప్రోత్సాహంతో ఈ సాయం అందించగలిగినట్లు వివరించారు. తానా ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తామన్నారు.

# Face Shields, Face Masks & Food Cans Distributed by Raleigh TANA team




The Raleigh TANA team in partnership with Asian Focus distributed face shields, face masks & food cans in 3 places Durham Rescue Mission (www.durhamrescuemission. org), Morrisville Fire Station & Transitions Life Care(Hospice care). EVP Anjaiah Chowdary Lavu visited Raleigh and participated in these drives. Thanks to Srinivas Martala, Raj Kollipara, Kiran Kakarlamudi, Rajesh Yarlagadda (Singapore), Venkat Kurra & Sridhar Goranti for participating in the drive and remaining team for their support.

Additionally, thanks to all the kids of the TANA Raleigh team families for assembling Face Shields and Special Thanks to our president Jay Talluri, past president Satish Vemana, Secretary Ravi Potluri, Treasurer Satish Vemuri, Community services coordinator Malli Vemana for their guidance and help.



# BACKPACK DONATION FOR NEEDY KIDS IN PHILADELPHIA







Telugu Association of North America (TANA) distributed backpacks to the Lord's Pantry, Downingtown, PA for the needy kids on Thursday August 20th 2020.

For more than a decade, across the USA, TANA has been distributing backpacks to disadvantaged kids during the beginning of the school year. This has been a very popular and successful TANA program helping to build the bridges with the local communities.




As part of the backpack donation program more than 100 backpacks with school supplies were distributed to the needy kids through Lord's Pantry, Downingtown, PA. This program is organized with the support of H2C (Help Care and Comfort) and coordinated by TANA Mid-Atlantic Youth Chair Aparna Vagvala.

Lord's Pantry appreciated TANA for this gesture of support and kindness which will provide the much needed initiative and good start for the needy families with children getting back to school.

TANA Secretary Ravi Potluri and TANA Committee Chair Gopi Vavala attended the event.

TANA Mid-Atlantic team is looking forward to organize many more such charitable events in future and promising to assist all the Telugu speaking people and other Indians during emergency and needy times.

# TANA Team Distributed Masks, Handgloves and Santizers

Philadelphia TANA team distributed 2000 masks, Handgloves and Santizers donated to Brandywine Hospital, Coatesville, PA. This program is organized with the support of H2C (Help Care and Comfort) and coordinated by TANA Mid-Atlantic Youth Chair Aparna Vagvala.






# TANA - WILL & TRUST WEBINAR

## TANA - WILL & TRUST Webinar by New Jersey TANA Team in association with K and K Legal Associates




We are hearing several cases of Will and Trust issues that are taking away the basic freedom and rights of the individuals due to the absence of Will and Trust legal documents.

In time, TANA New Jersey Regional Coordinator Raja Kasukurthi organized a webinar to educate the importance and execution of Will and Trust. Sunita Krosuri, Attorney at K and K Legal Associates, had generously come forward to conduct the webinar. She had explained several components of Estate Planning as whole and provided the necessary resources to execute the same. Lot of participants praised TANA for doing this webinar and appreciated Sunita Krosuri garu for answering all the questions.

Thanks to TANA president Jay Talluri, TANA foundation Chairman Niranjan Srungavarapu, TANA Board chairman Harish Koya, and TANA Secretary Ravi Potluri for joining the call. Thank you Anjaiah Chowdary Lavu and Laxmi Devineni, Malli Vemana for the guidance and support.

Special thanks to Rekha Uppaluri, Praveen Reddy, Sree Chowdary, Rama Krishna Vasireddy, Ravi Teja Garimella and Sudheer Narepalepu for coordinating and helping to do the webinar event. ❁

*Please see the recorded webinar for the TANA - Will & Trust seminar in case if anyone missed it.*

**TANA - WILL & TRUST BY Sunita K. Krosuri – Password: TANAWill2020**

https://tananewjersey.my.webex.com/recordingservice/sites/tananewjersey.my/recording/playback/fa7e51993f954e55b198b2e47a820016

***Presentation:*** https://docs.google.com/presentation/d/1ePG0I61uwa2WgA4Gx46z-vkpKJ4CFTYznhXwwlitKvg/edit?usp=sharing

# TANA-NW, Portland: Pizza Provision at Homeless Shelters



TANA NW volunteers provided pizza meals to homeless people on Saturday, 29th August, 2020 at Salvation Army, Portland, Oregon. Thanks to our sponsors, Sarika and Rajendra Pendurthy for their donations towards homeless meals. Special shoutout to our organizers, dev lavu, regional coordinator for Northwest and Padma Bhogavalli for their coordination.





Razberry's

*Making Moments Memorable*

Weddings • Sweet 16
Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net



## అమెరికాలో మెరిసిన తెలుగు తేజాలు

# ప్రతిష్టాత్మక '2020 కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్ విజేతలు'








'అమెరికన్ ప్రభుత్వ కాంగ్రెషనల్ కమిటీ' ప్రతి ఏటా ప్రతిభావంతులైన యువ విద్యార్థినీ విద్యార్థులకు ప్రకటించే అత్యుత్తమ అవార్డైన 'కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్ అవార్డు' 2020 సంవత్సరానికి న్యూయార్క్ లోని మన తెలుగు విద్యార్థులు ముగ్గురు ఎంపిక అయ్యారు. ఈ అవార్డుకు దియ వర్మ- డిక్స్ హిల్స్, సాహిత్ డొక్కా - న్యూహైడ్ పార్క్ (3వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్, న్యూయార్క్), దియ రాజ్ పుత్, ఫారెస్ట్ హిల్స్ (6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్, న్యూయార్క్) ఎంపిక అయ్యారు. ఈ 'కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్ అవార్డు'ను అమెరికాలో యువతీయువకులకు ఇచ్చే అత్యుత్తమ అవార్డుగా పరిగణిస్తారు. 13.5 సంవత్సరాల వయసులో ఈ అవార్డుకు రిజిస్టర్ చేసుకుని 24 సంవత్సరాలలోపు పూర్తి చేయవలసి ఉంటుంది. నిర్దేశిత రంగాలైన Voluntary Public Service, Personal Development, Physical Fitness, and Expedition/Explorationలలో లక్ష్యాలను పూర్తి చేసుకుని ఎంపికయ్యారు. విద్యార్థులు ఈ అవార్డును సాధించడానికి తమ లక్ష్యాలను which is non-partisan, voluntary, and non-competitive పద్ధతిలో రూపొందించుకొని విశేష కృషి చేయాల్సి ఉంటుంది. ఈ అవార్డులను ఈ సంవత్సరం వాషింగ్టన్‌లో అమెరికన్ ప్రభుత్వ కాంగ్రెషనల్ కమిటీ నిర్వహించే కార్యక్రమంలో ఆయా రాష్ట్రాలకు చెందిన కాంగ్రెషనల్ సెనేటర్స్ పాల్గొని విద్యార్థులకు బంగారు పతకాలను అందజేస్తారు. ఈ సందర్భంగా విజేతలకు తానా అధ్యక్షులు శ్రీ జయశేఖర్ తాళ్లూరి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తెలుగు విద్యార్థులు అమెరికా సమాజంలో మమేకమవుతూ అన్ని రంగాలలో తమ ప్రతిభ కనబరుస్తూ తెలుగువారి కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేస్తున్నారని విద్యార్థుల కృషిని కొనియాడారు.

# TANA Chess Summer Camp 2020

Playing the game of Chess on a regular basis right from the childhood improves the learning, thinking, analytical power, and decision-making ability of the child. Chess makes the child learn how to strategize aspects of the game and life. In addition, a child can also learn the importance of foresight, and planning. Telugu Association of North America (TANA) in association with Project Knowledge Chess Academy (PKCA) organized the free summer chess camp with International Chess Masters C. Revanth Gopala Krishna and S. Ravi Teja. The summer camp is a great success with total 8 sessions and received 1250 registrations within 24 hours after opening the registrations. PKCA is very grateful to TANA and President Jay Talluri, Community Services Coordinator Malli Vemana and New Jersey Regional Coordinator and Program organizer Raja Kasukurthi for giving them this opportunity for doing these summer camps. Below are the details of the topics covered during these sessions.

***Topics that were covered in the sessions***

- Setting up the chess board and pieces.
- How do the pieces move?
- Value of the pieces.
- Check and getting out of a check.
- Attacking and defending a piece.
- Understanding Notation with the help of coordinates.
- Special Moves: Castling, Enpassant, Pawn Promotions.
- How to draw a game?
- Checkmate and Stalemate.
- Mating with the Queen.
- Checkmate in 1 and Checkmate in 2 moves.
- Basic Tactics.
- Drawing a game.
- Defending strategies: By protecting, moving away, and getting out of check.
- End game theories: Passed pawn

During these sessions, the kids enjoyed a lot while they learnt these great concepts of basic chess. The International Master's trainers from the Project Knowledge Chess Academy team along with their fun-filled training methodologies interacted the students by asking questions and giving puzzles during each session and it helped the kids to learn better.

All the sessions are recorded and available to watch on TANA YouTube channel.

Thank you to every student who participated in this Summer Chess Camp. Thanks to Anjaiah Chowdary Lavu, Niranjan Srungavarapu, Harish Koya, Satish Vemana, Ravi Potluri and Sateesh Vemuri for all the guidance and support. Special thanks to all the lead coordinators Nayudamma Yelavarthy, Ravi Adusumilli, and technical leads Sumanth Ramsetti and Sai Paleti who worked hard to make this Chess camp a great success.

Also, thanking to the TANA senior leadership, summer camp coordinators and Project Knowledge Chess Academy team to make this summer camp successful.



# TANA Mid Atlantic Team Conducted Online Chess Tournament

TANA Mid-Atlantic Team successfully conducted Online Chess Tournament on August 23rd to support ongoing community initiatives. Tournament had an overwhelming response with registrations from 28 states within US. The organizing team did a commendable job by coming up with a perfect preparation and planning to host the event through an online platform. The event was executed flawlessly though it was a first-time online hosting experience for all. The tournament provided great opportunity for kids, youth, and adults to showcase their talent in chess and especially being part of an event held to raise funds to support "Orphanage Children's Education".

Organizing team thanked all the sponsors for their generous support and participants for making the event a grand success. Also conveyed special thanks to our president Jay Talluri, Chairman-BOD Harish Koya, Secretary Ravi Potluri, Foundation







## Winners of TANA Mid-Atlantic 2020 Online Chess Tournament

### Winners – Beginners Section

1. Ishan Rasale (Cumming, GA)
2. Padma Moturi (Lehi, UT)
3. Murali Rapur (Alpharetta, GA)

### Winners – Intermediate Section

1. Bineet Roy (Downingtown, PA)
2. Namish Kondabathini (Charlotte, NC)
3. Nikhilesh Dasari (Milwaukee, WI)

### Winners – Advanced Section

1. Eeshaan Varshith Sai Malladi (Phoenix, AZ)

### Runner-Up – Advance section


1. Sisira Yerrajennu (Odessa, FL)
2. Dhanush Kondabathini (Charlotte, NC)
3. Yajat Gupta (Chester Springs, PA)

Secretary Ravi Mandalapu, Sports Co-Ordinator Lokesh K Naidu, Mid-Atlantic RVP Satish Chundru and TANA Leadership for their continuous support and encouragement.

Leadership team appreciated the organizing team: Rajeswari Kodali, Ranjit Mamidi, Sunil Koganti, Prasad Krothapalli, Chalam Pavuluri, Phani Kumar Kantheti, Suresh Yalamanchi, Kotibabu Yaganti, Balu Kari, Yaadi Pathkula, Nikhit Vemulapalli, Nikhil Goparapu, Jay Malladi, Manvitha Yaganti, Nakshathra Pathkula, Suresh Palvai, Vasishta Tumuluri, Joshua Anderson (Tournament Director) and other volunteers for making this event a grand success.




# TANA ART SUMMER CAMP 2020
## For Ages 8-10







As COVID changed our way of life and certain new skills like persistence, motivation & concentration are absolutely needed to be successful in the future. TANA's creative Summer camps provide this opportunity for kids to work on and improve on these three skills and their creative ability. TANA initiated Art Summer camp for kids ages 8 to 10 in collaboration with Sindhu Surapaneni from Imaginations2creation to show TANA's commitment to serve Telugu Community and combine Sindhu's passion for creative arts and teaching. All her sessions were not only fun & interactive but also connected the kids to their Indian culture. Sindhu is very grateful to President Jay Talluri, Community Services Coordinator Malli Vemana and New Jersey Regional Coordinator and Program organizer Raja Kasukurthi for giving her this opportunity for doing these summer camps.















In these camps, kids learned different aspects of Indian culture along with an art. She started the camp by creating an acrylic painting of Lord Ganesha and talked about the story of how he got his elephant head the first week. The second-week kids drew a realistic drawing of an Indian lady holding Diwali Diya signifying light shine out of the darkness. The third-week kids learned about Indian National Flower Lotus. The fourth week they learned Warli art from the basics. In the fifth week, they learned & drew about the Indian National bird, Peacock. In the sixth week, they learned about Mahatma Gandhiji, Father of India, and his principles of Non-Violence and fight against the British and made the creation of Gandhiji acrylic on canvas. In the later weeks, they learned how to draw different animals and a pencil sketch of a portrait of a girl. Thanks to Anjaiah Chowdary Lavu, Niranjan Srungavarapu, Harish Koya, Satish Vemana, Ravi Potluri and Sateesh Vemuri for all the guidance and support.

Special thanks to all the lead coordinators Sudheer Narepalapu, Praveen Reddy, Sowmya Surapaneni and technical leads Sumanth Ramsetti and Sai Paleti who worked hard to make this Art camp a great success.



# For Ages 11-15





In the World of COVID, where all the learning and school activities are moving to virtual learning and online training, it's very important for this generation of kids to improve their concentration and patience. All the kids who attended TANA Summer Art Camp 2020 for kids ages 11 to 15 benefited a lot as their focus and creative skills improved. All these sessions were created in Zoom and had around 500 people in each class. Most of the art workshops lasted for 2 hours, Sindhu was able to engage & keep them focused by answering their questions on art responding to the questions on the zoom during the session. Sindhu is very grateful to President Jay Talluri, Community Services Coordinator Malli Vemana and New Jersey Regional Coordinator and Program organizer Raja Kasukurthi for giving her this opportunity for doing these summer camps.


These are concepts that are covered in the art camp for kids ages 11-15. Lord Ganesha, Namaste and the significance of Namaskar, India's national animal- Tiger, India's national bird- Peacock, Lord Shiva, Lord Krishna & portrait of an Indian woman.

Sindhu doesn't plan on stopping any









time soon, she is doing a lot more free art session on her FB page and happy to continue her sessions with TANA. You can like/follow her page to check the latest art workshops.


Thanks to Anjaiah Chowdary Lavu, Niranjan Srungavarapu, Harish Koya, Satish Vemana, Ravi Potluri and Sateesh Vemuri for all the guidance and support.

Special thanks to all the lead coordinators Sudheer Narepalapu, Sai Paleti, Sowmya Surapaneni and technical leads Sumanth Ramsetti and Praveen Reddy who worked hard to make this Art camp a great success.



www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner
facebook for business
Microsoft Gold Partner
DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# Vadilal
Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.






Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కవితల పోటీలకు విశేష స్పందన లభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులను, తెలుగుభాషాభిమానులను, రచయితలను ప్రోత్సహించే ఉద్దేశంతో తానా పూర్వాధ్యక్షులు, తెలుగు భాషాప్రియులు డా. ప్రసాద్ తోటకూర సారథ్యంలో ఏర్పాటుచేసిన 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ ఫోటో కవితల పోటీలకు రైతులు ధాన్యాన్ని తూర్పారబోస్తున్న ఛాయాచిత్రం, క్రిక్కిరిసిన భవనాలతో కూడిన నగరజీవిత చిత్రం ఇచ్చి ఈ రెంటిని సమన్వయపరుస్తూ 20 పంక్తులకు మించకుండా కవితలు రాయమని కోరి, విజేతలకు మొత్తం ఒక లక్ష రూపాయలు బహుమానంగా ప్రకటించగా వివిధ దేశాల నుండి 1,606 మంది కవులు పాల్గొన్నారు. ఆకర్షణీయంగా ఉన్న ఈ రెండు ఛాయాచిత్రాలను అందజేసిన ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ ప్రధాన కార్యదర్శి మరియు అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఫోటోగ్రాఫర్ టి. శ్రీనివాసరెడ్డికి, న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన కిరణ్‌ప్రభ, క్రాంతి శ్రీనివాస్, డా. కామరాజు రమణా రావుగార్లకు డా. తోటకూర ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ (ఆగస్టు 19) కవితల పోటీలో
ప్రథమ బహుమతి పొందిన కవిత

# పొలేలుగా

బండ్ల మాధవరావు
విజయవాడ, ఆంధ్రప్రదేశ్



అక్కడ వాళ్లు నగరాన్ని తూర్పారపడుతున్నారు
మట్టికి మనిషికి దూరమైన వలసల్లోంచి
పొల్లు పొట్టు పోగా మిగిలే గట్టి మనిషి కోసం
ఆకలిని రాసిపోసి తలా ఓ పిడికెడు పంచడం కోసం
చెమటచుక్కల్లోంచి మొలిచిన అన్నం
కాంక్రీటు వనాలకు ఎరువుగా చల్లడం కోసం

చేటల్లోంచి జారుతున్న జీవితాలు
చిరిగిన దేహాలకు అతుకులు పెట్టలేవు
డొల్ల బ్రతుకుల్లోంచి తొంగిచూసే
నిర్జీవ పక్షులు రెండు గింజల్ని కూడా ముక్కున కరుచుకోలేవు
పొలాల సమాధుల్లోంచి మొలిచే విత్తనమేదీ
నగరపు రహదారుల్లో పరుచుకోదు
భవనాల సమూహాల్లో తలదాచుకొనే
శ్రమచేతులు జీవితాల్ని ఎత్తిపట్టి
'పొలేలుగా' అని గాలిని ఆహ్వానిస్తున్నాయి
డాంబర్ రోడ్లపై పరిచిన తలపాగాలోకి
ఎవడూ ఓ పిడికెడు పచ్చదనాన్ని విసరడం లేదు
వాడు మాత్రం తన చేతుల్నే అన్నంగా మలిచి
నగరపు ఆకలిపై చల్లుకుంటూ వెళుతున్నాడు

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ (ఆగస్టు 19) కవితల పోటీలో
ద్వితీయ బహుమతి పొందిన కవిత

# వాడు


## సింధు రావులపాటి
కమ్మింగ్, జార్జియా, అమెరికా




నింగికి చిల్లులు పడి వాన రాలినట్లు
వాడి పాదాలకు గాయాలయి
తినే గింజలు రాలుతాయి...
వాడి తూర్వారలో ఆకలి తాలు అయి
నేనున్న కాంక్రీటు జంగిల్‌కి కొట్టుకు వస్తుంది.
అయినా ఒళ్లంతా మట్టి పులుముకున్న వాడి ఆహార్యాన్ని
పశుపక్షాదులతో రోజంతా చేసే వాడి సహచర్యాన్ని
ఓ  జీవితకాలం అంతా చీదరించుకుంటూనే వున్నా..
నాణానికి రెండోవైపు చూడటం నాణ్యమైన చూపుకదా!
అందుకే వాడి గూర్చి ఆలోచనాలోచనాలతో చూస్తే,
నిఖార్సైన మనిషికి నిలువెత్తు అద్దంలా కనపడ్డాడు...
చదువురానోడు అంటారు గాని
ఆలోచనంతా అక్షర లిఖితమే.
రాశి చూసి చెబితే పంటెంతో లెక్క తేలినట్టే...
కోనరేసి దున్నితే కోణాన్ని కొలిచి చూసినట్టే...
నడిచే ప్రయోగశాలపై నాకెప్పటికీ చిన్నచూపే...
ఆటవిక జీవనం నుండి సాంఘీక జీవనంలోకి
మనిషి మనుగడ మారిన పరిణామక్రమంలో
ఉత్పత్తి వాదానికి ఊతమిచ్చిన
ఊపిరితిత్తి వాడు.
వెతుక్కుంటే వెళితే నా మూలాలు
వాడి పాదాల క్రింద
మూల్గుతూ కనిపిస్తాయి...

నీటిచాలును వెతికిపట్టిన నోటిగింజను,
పుడమితల్లికి పురుడు పోసిన తూర్పు సంధ్యను
ఎర్రబస్సెక్కే ఏగానిగానే చూశానే కానీ
ఒక్కనాడైనా ఆ మట్టి హృదయాన్ని
ఆర్తిగా ఆలింగనం చేసుకోలేదు...
రూకలు తినలేని నా నోటికి
నూకలు అందించే ఆ చేతిని తల్చుకొని
వాడికి నేనేమౌతానన్న ప్రశ్న
బోరుబావిలా గుండెను తొలుస్తూ పోతుంటే
ఉబికి వచ్చే నెత్తురు తడితో
అతని పాదాలపై పారాణి పెట్టాలనిపిస్తోంది...
ఇప్పటి నా కిమ్ కర్తవ్యం,
అత్తరు సీసాను ఆవలకు విసిరేసి
ప్రేమగా పెండతట్టను తల కెత్తుకోవడమే...

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ (ఆగస్టు 19) కవితల పోటీలో
తృతీయ బహుమతి పొందిన కవిత



# పట్టేయ్ తూర్పాల...!

కె.వి. మన్‌ప్రీతం
విద్యానగర్, జగిత్యాల జిల్లా, తెలంగాణ

యుద్ధం విరామమైనట్లు అలసిపోయిన నగరం అర్ధస్వప్నాలతో నిద్రలేస్తుంది
తల్లి లేని కోడిపిల్లలు వడ్లగింజల కోసం దుమ్ములేపుతున్నప్పుడు... పట్టేయ్ తూర్పాల!

నిద్రని చంపేసి రాత్రిని ఉద్యోగంగా మార్చిన నగరాన్ని
ముక్కలు ముక్కలుగా సూర్యుడు తెగి జారిపడే వరకు... పట్టేయ్ తూర్పాల!

లారీల్లోంచి వచ్చి కుమ్మరించిన నినాదాల్ని...
అన్నం ప్యాకెట్ల కోసం పారేసుకున్న అరుపుల్ని... విషం చిమ్మే ఈ.వి.ఎం.లను...
రాజకీయ రాకాసిబల్లుల పాదముద్రలను... పట్టేయ్ తూర్పాల!

వృత్తుల్ని చంపేసిన యంత్రాల్ని... డాలర్ల కంపుతో కాలిపోతున్న కంప్యూటర్లని...
ఇకిలిస్తున్న ఈమెయిల్‌ని... పట్టేయ్ తూర్పాల!

ప్రతి చేటకి ఒక యుద్ధానుభవం... గాయాల్ని స్పృశించినట్టు
దమ్ము తీసుకోకుండా దుమ్మును వేరుచేసేలా... పట్టేయ్ తూర్పాల!

బాల్యాన్ని కొరికేసిన పుస్తకాలు... పిండాల్ని నలిపేసిన పేగుల్ని...
కార్పొరేట్ కాలేజీలు ఊడ్చేసిన రెక్కల్ని... రహదార్ల మీద తెగిపడ్డ అవయవాల్ని
కరోనా కలవరంతో ఆసుపత్రి గెంటేసిన అనాథశవాల్ని... పట్టేయ్ తూర్పాల!

కలల్లా పగిలిపోయిన ఇరానీ కప్పల్ని... పాసిపోయిన బిర్యానీ బొక్కల్ని...
వలసకూలీల చెరుకుపిప్పిని... కసితో పట్టేయ్ తూర్పాల!

ఊడ్చిన కల్లాలన్నీ మళ్లీ చిత్తడవుతాయి... చేటను మర్లేసి తాలును తార్చేయ్.

నమ్మిన మబ్బులు మోసగిస్తాయి... ఊపిరనుకున్న గాలి కబళిస్తుంది...
కమ్ముకున్న చీకటి స్వప్నాల్ని ఉరితీస్తుంది... నగరానికి వెలొగొస్తుందంటే ఏదో భయం...!
అందుకే పట్టేయ్ తూర్పాల... ఇప్పుడు చేట కూడా బలమైన ఆయుధం...!

# Enjoy Araku Boomi Instant Coffee

- **Arabica Beans from Araku Valley**
- **Award Winning Beans**
- **Quality Highly Ranked by Specialty Coffee Association**
- **No Chicory. 100% Pure Coffee**
- **Tastes like Filter Coffee**

**Available at your local Indian stores.**

araku boomi instant coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

కథ



# బ్రహ్మర్షి

## యండమూరి వీరేంద్రనాథ్

కొత్తగా కొన్న ఫియట్ కారుని తీసుకుని బయలుదేరాను. నేను వెళుతున్నది శశాంక ఇంటికి. నేను కారు కొని రెండు రోజులయింది. అతని ఇంటికి ప్రత్యేకంగా వెళ్లటానికి కారణం నేను కారు కొన్నానన్న విషయం అతనికి తెలియాలని! అందుకనే నా మిత్రులనీ, ఎడిటర్లనీ, నా శ్రేయోభిలాషులందరినీ వదిలేసి మొట్టమొదటిసారి అతని దగ్గరికి బయలుదేరాను. ఎందుకంటే, అతను నా ప్రథమ శత్రువు కాబట్టి!

మేమిద్దరం బాగా మాట్లాడుకుంటాం. సాహితీసభలో బాగా ఉపన్యాసాలిస్తాం. అతను నన్ను పొగుడుతాడు, నేనతన్ని పొగుడుతాను. కానీ, మనసులో మాత్రం నేనతన్ని ద్వేషిస్తాను. అతను కూడా నన్ను ద్వేషిస్తున్నాడోలేదో నాకు తెలీదు. ఎందుకంటే అతనెప్పుడూ బయటపడలేదు... నాలాగే!

అలా అని మేమిద్దరం రచనావ్యాసాంగాన్ని ఒకేసారి ప్రారంభించలేదు. మేమిద్దరం ఒకే వయసు ఉన్నవాళ్లం కూడా కాదు. అతను నాకన్నా చిన్నవాడు. నాకో చిన్న తమ్ముడుంటే అతనంత వయసుండేది.

నేను మొట్టమొదట్లో డిటెక్టివ్ కథలూ, జోకులూ, చందమామ కథలూ రాసేవాడిని. తరువాత నవలా రంగంలోకి వచ్చాను. నేను వచ్చినప్పుడు తెలుగు



సాహిత్యంలో పాపులర్ రైటర్స్ అనేవాళ్లెవరూ లేరు. నేనే నంబర్‌వన్. ఒకరిద్దరు రచయిత్రులున్నా కూడా మగవాళ్లలో నన్ను బీట్ చేసేవాళ్లెవరూ లేరు.

అలా పది సంవత్సరాలు నేను రాజ్యమేలాను- సాహితీరంగంలోకి శశాంక ప్రవేశించేంతవరకూ.

"నమస్తే సర్... నా పేరు శశాంక," నమ్రతగా చేతులు జోడిస్తూ అన్నాడతను. పది సంవత్సరాల క్రితం జరిగిన ఆ సంఘటన నాకింకా కళ్లకి కట్టినట్టే ఉంది.

"కూర్చోండి," కుర్చీ చూపిస్తూ, అతని వంక పరిశీలనగా చూశాను. ఆ ముఖంలో నన్నాకర్షించిన అంశం ఒకే ఒక్కటి... అతని కళ్లలోని నైర్మల్యం!


అతను కూర్చున్నాక, "చెప్పండి," అన్నాను.

"నేను మీ సమయాన్ని కొద్దిసేపు వినియోగించుకోవచ్చా?" స్వచ్ఛమైన ఇంగ్లీష్‌లో అడిగాడు.

"విత్ ప్లెజర్!" చిరునవ్వుతో నిర్లక్ష్యంగా అనేసి, రిలాక్స్‌డ్‌గా వెనక్కి వాలి సిగరెట్ ముట్టించాను.

అతనో క్షణం నా వంక మొహమాటంగా చూసి, తన చేతిలోని ఫైలొకటి అందించాడు. తరవాత అన్నాడు: "నేనొక నవల రాశాను. నా అభిమాన రచయిత అయిన మీరు దయచేసి ఈ స్క్రిప్ట్ చదివి మీ అభిప్రాయాన్ని చెబుతారనే ఆశతో వచ్చాను."

సిగరెట్ యాష్‌ట్రేలో నలిపేసి, మనసులో విసుగును పైకి కనబడనీయకుండా ముందుకు వంగి ఫైల్‌ను అందుకున్నాను.





కొన్ని తరాల పాఠకులను ఉర్రూతలూగించిన యండమూరి వీరేంద్రనాథ్ తెలుగు పాఠకులకు సుపరిచితమే. నాటకం, కథ, నవల, సినిమా- ఈ ప్రక్రియల్లో తనదైన ముద్ర వేశారు. వీరి 'వెన్నెల్లో ఆడపిల్ల' నవల నలభై ప్రచురణలు పొందింది. ఇటువంటి అరుదైన ఘనతను సాధించిన ఏకైక తెలుగు రచయిత వీరేంద్రనాథ్. దాదాపు పాతికేళ్ల క్రితం ఆయన రాసిన కథను ప్రచురిస్తున్నాం.

"సబ్జెక్ట్ ఏమిటి?"

అతడు కొద్దిగా సిగ్గుపడుతున్నట్టు నవ్వి, "యూనివర్సల్ సబ్జెక్ట్. ప్రేమ సర్," అన్నాడు.


"ఇంకా ప్రేమ గురించి రాయటానికంటూ ఏం మిగిలిందయ్యా! ఉన్నదంతా వేమమూ, మా సీనియర్సూ రాయడానికే సరిపోయింది," అన్నాను.

"క్షమించాలి సర్! నా దృష్టిలో ప్రేమ అనేది ఎలా అజరామరమైందో, ఆ సబ్జెక్ట్ కూడా అంతేనని! దటీజ్ ఎవర్‌గ్రీన్ సబ్జెక్ట్. ఒక మనిషి మరో మనిషితో ప్రేమించానని చెప్పడం ఎంతో సులభం. కానీ, ఆ ప్రేమలో తను పొందిన అనుభూతిని మాత్రం వర్ణించడం కష్టం. అనుభవాన్ని పంచుకోవటం సాధ్యమే కావచ్చు. కానీ, అనుభూతిని మాత్రం మరొకరికి తెలియజేయడం అసాధ్యం. నేను ఎంచుకున్నది రెండో విషయం. కేవలం ఫీలింగ్సే మెయిన్‌గా చిత్రించిన నవల ఇది. నా ఉద్దేశం ప్రకారం ప్రతి పాఠకుడూ ఎక్కడో ఓచోట తనని తను రియలైజ్ చేసుకుంటాడనే అనుకుంటున్నాను..." చాలా నెమ్మదిగా, స్పష్టంగా చెప్పాడు. ఆ చెప్పడంలో కాస్త ఆత్మవిశ్వాసం కూడా తొంగిచూసింది.

అతను మాట్లాడే పద్ధతి బావుంది. అయితే, ఒక రచయిత మరో రచయితని కలుసుకున్నప్పుడు అక్కడ లేని మూడో రచయిత గురించి హేళనగా మాట్లాడుకునే మా ఫీల్డులో ఇంత సున్నితత్వం అసలు పనికి రాదు.

"సరే. అయితే, నేనిప్పుడు కాస్త బిజీగా ఉన్నాను. స్క్రిప్ట్ ఇచ్చి వెళ్లు. ఎల్లుండి మళ్లీ వస్తే ఆపాటికి చదివేసి చెప్తానెలా ఉందో." సాధ్యమైనంత మెత్తగా చెప్పాను. అతను మరోసారి నమస్కరించి వెళ్లిపోయాడు.

అతనటు వెళ్లటం ఆలస్యం, విసురుగా దాన్ని టేబుల్ మీద గిరాటేసి, ఎవరో అభిమానంతో రాసిన ఉత్తరాన్ని అందుకున్నాను. అతను మళ్లీ వస్తే ఆలోగా ఏదో ఒక వాక్యం చదివి గుర్తుంచుకుని దాని గురించి చెప్పు, బాగాలేదంటే సరిపోతుంది అనుకున్నాను. కానీ, ఆ రాత్రే నేను స్క్రిప్ట్ అంతా చదవాల్సి వచ్చింది. అందుకు కారణం నా భార్య సౌదామిని! సాయంత్రం ఆరవుతూండగా సౌదామిని నా గదిలోకి అడుగుపెట్టి అడిగింది: "కాఫీ ఏమయినా కావాలా?"



నేను తలెత్తి, "ఊఁ. నువ్వు కలుపుతూండు, నేనొస్తున్నాను," అన్నాను.

"అలాగే," అంటూ వెనుదిరిగింది. వెళ్లబోతూ ఆగి, కిందికి వంగి దేన్నో తీస్తూ, "ఇదేమిటి ఇక్కడ?" అంది.

"ఏంటీ?"

"ఏమో, ఏదో పేజీ పడిందిక్కడ," అంటూ అందివ్వబోయి. ఆగి ఆ కాగితంలోని వాక్యాలని చదివింది. చదవటం పూర్తి కాగానే తలెత్తి, "ఎవరు రాశారండీ ఇది?" ఉత్సుకతగా అడిగింది.

"ఏదీ ఇటివ్వు." తీసుకొని చూశాను. శశాంక స్క్రిప్ట్‌లోని పేజీ అది. అదే చెప్పాను.

"నేను చదవొచ్చా?"

"తీసికెళ్లు," అంటూ ఫైలందించాను. ఎలాగూ నేను చదవను కాబట్టి ఆమె చదివాక క్లుప్తంగా తెలుసుకోవచ్చు అనుకున్నాను. సౌదామిని ఆ స్క్రిప్ట్ తీసుకుని వెళ్లిపోయిన పది నిమిషాల తరవాత నేను కూడా లేచి హాల్లోకి వచ్చాను. సౌదామిని హాల్‌లో లేదు. బెడ్‌రూమ్‌లో దీక్షగా చదువుతూ ఉంది.

ఆ రాత్రి భోజనం చేస్తూండగా అంది సౌదామిని.

"అతనెవరోకానీ మనసు లోతుల్లోకి చొచ్చుకుపోయేలా రాశాడు. ఆ స్క్రిప్ట్ చదువుతూంటే నాకెంత ఆశ్చర్యం కలిగిందంటే, ఇరవై ఏళ్ల నుంచీ ఫీల్డ్‌లో ఉన్న మీరు అలాంటి ఒక్క నవల కూడా ఎందుకు రాయలేదా అనిపించింది."

"అంతగా నచ్చిందా?" మామూలుగా అన్నాను. నిజానికి సౌదామిని సగటు పాఠకురాలు కాదు. ఆమె స్క్రిప్ట్ చదివి చెప్పిన అభిప్రాయం మీదే ఇంతకాలం నా సక్సెస్ ఆధారపడింది అంటే అతిశయోక్తి కాదు.

ఆమె మౌనంగా ఉండటం చూసి నా ప్రశ్న మళ్లీ రెట్టించాను.

"అవును. ఇదే అతని మొదటి నవలయితే పబ్లిష్ అవటం ఆలస్యం, మీలాంటి ఒక్కరిద్దరు తప్ప మిగతా రచయితలంతా అస్త్ర సన్యాసం చేయాల్సిందే," అంది.

ఆ భార్య నా ముందే వేరే రచయితని పొగుడుతూంటే అసూయగా అనిపించింది. అంతగా ఆమెని ఆకర్షించిన అంశం అందులో ఏముందసలు? పడుకునే ముందు కాసేపు తిరగేయాలనుకున్నాను. కానీ, భోజనం అయ్యాక అతని స్క్రిప్ట్ చేతిలోకి తీసు కున్న నేను అక్షరమక్షరమూ విడవకుండా చదివాను. ఒక్కోచోట అతని భావాలు కీట్స్ పొయెట్రీని మించిపోయాయి. ఫీలింగ్స్ ప్రధానంగా ఇంతవరకూ ఎవరూ ఇంత బాగా రాయలేదనిపించింది. ఆ రాత్రి నేను నిద్రపోలేదు.



ఆ తరువాత శశాంక రాసిన ఆ నవల ఒక ప్రముఖ వారపత్రికలో సీరియల్‌గా వచ్చింది. అది అతన్ని పాఠకులంతా గుర్తించేలా చేసింది.

ఇక శశాంకకి తిరుగులేదు... అతను నిలదొక్కుకున్నాడూ- అంటే అది నేను భరించలేను. నా స్థానాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేను.

తరువాత నేనో నవల రాశాను. ఆ నవలలో ముందుమాట వ్రాస్తూ, 'నేను ఫలానా ఇంగ్లీషు నవలని తెలుగులో రాద్దామనుకున్నాను. కానీ, ఆ నవలని నా మిత్రుడైన ఒక రచయిత పూర్తిగా యథాతథంగా కాపీ కొట్టి రాసేయటం వల్ల నేను ఆ ఆలోచనని ఉపసంహరించుకున్నాను,' అని రాస్తూ, శశాంక నవల కథాంశాన్ని క్లుప్తంగా ముందుమాటలో రాశాను.

ఇలా రాయటం వల్ల నేను నా ప్రత్యర్థి రచయిత అయిన శశాంక ఇంగ్లీష్ నవలలు కాపీ కొట్టి రాస్తాడు అన్న భావాన్ని పాఠకుల్లోకి ఇన్‌డైరెక్ట్‌గా ఇంజెక్ట్ చేయగలిగాను.

ఇది జరిగిన మూడు నెలలకి శశాంక రాసిన ఒక అద్భుతమైన నవల తెలుగు సాహిత్యంలోకి వచ్చింది. పల్లె సీమలూ... కోనసీమ కొబ్బరాకులూ నేపథ్యంగా. 'తాను ఏవో ఇంగ్లీష్ నవలలు కాపీ కొడతాడు,' అని అభియోగం వేయలేని విధంగా వేదాల్నీ, ఉపనిషత్తుల్నీ రంగరించి వదిలాడు. దానితో సాహితీపరుల దృష్టిలో శశాంక విపరీతంగా ఎదిగిపోయాడు.

నిజానికి నేను చాలా ఇంగ్లీష్ నవలలు చదువుతాను. వాటిల్లోంచి కొన్ని ఇన్సిడెంట్స్ ఏరి మొత్తమంతా కాక్‌టెయిల్‌లా తయారుచేసి మార్కెట్లోకి వదులుతుంటాను, నేను రాసే రొమాన్స్ అంతా ఇంగ్లీష్ పుస్తకాల్లోది. కామెడీ ఉడ్‌హౌస్‌ది.

అయితే, నేను చేస్తున్న పనిని నా ప్రత్యర్థి మీద రుద్దాలని చేసిన ఆ ప్రయత్నం ఫెయిలై, అతనిలోని అసలైన రచయిత బయటికి రావడానికి కారణమయింది. సాహిత్యంపై పూర్తి అవగాహన ఉన్న పాఠకులందరిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాడు శశాంక.

అతన్ని మానసికంగా బ్రేక్ చేయగలిగే ఏ అవకాశమూ నాకికలేదు అనుకుంటున్న తరుణంలో ఓరోజు, ఒక డైరెక్టర్ నా దగ్గరికి వచ్చి, నా కథని సినిమాగా తీస్తానన్నాడు. ఆ డైరెక్టర్ తెలుగులో మంచి పేరున్న వాడు. నాకు చాలా ఆనందం కలిగింది. నా సంతోషానికి కారణం మొదటిసారిగా నా కథ సినిమాగా వస్తున్నందుకు కాదు. శశాంకకు రాని అవకాశం నాకు వచ్చినందుకు.

వెంటనే ఈ విషయం అతనికి చెప్పడానికి బయలుదేరాను.

నేను వెళ్లేసరికి అతని ఇంటి ముందు మారుతి థౌజెండ్ సి.సి కారొకటి ఆగి ఉంది. ఎవరై ఉంటారా అనుకుంటూ లోపలికి అడుగుపెట్టాను.

బయట శశాంక అసిస్టెంట్ అనుకుంటాను, కూర్చుని ఏదో రాసుకుంటోంది. నన్ను చూడగానే ఆమె కళ్లలో గుర్తింపు.


హడావిడిగా లేచి, "సర్‌తో మీరొచ్చారని చెప్పమంటారా?" అనడిగింది.

"అవసరం లేదు. లోపలెవరున్నారు?" చనువుగా డోర్ దగ్గరికి వెళ్లబోతూ అడిగానామెని.

"డైరెక్టర్ సోమసుందరన్‌తో స్టోరీ డిస్కషన్స్‌లో ఉన్నారు."

హఠాత్తుగా ఆగిపోయాను. ఆమె ఏమందో నాకర్థం కాలేదు. సోమసుందరన్ ఏమిటి? శశాంకతో డిస్కషన్స్‌కి కూర్చోవడమేమిటి?

"ఏమిటి?" తిరిగి రెట్టించాను.




"అవును సర్. సోమసుందరన్ గారు తెలుసనుకుంటాను. ఆయన శశాంకగారి కథని సినిమా తీయాలనుకుంటున్నారు," అంది.

నేనిక అక్కడ ఒక్కక్షణం కూడా ఉండలేకపోయాను.

వేగంగా బయటికి నడిచాను. సోమసుందరన్ అంటే మామూలు దర్శకుడు కాదు. ఒకే సినిమాని ఎనిమిది భాషల్లో తీసి హిట్ చేసి రికార్డులోకి ఎక్కిన వాడు.

అలాంటివాడి ముందు నా కథని సినిమా తీయాలనుకున్న డైరెక్టర్ పూచికపుల్లకి కూడా కొరగాడని అర్థమయి

పోయింది. ఇక ఆ విషయం శశాంకకి చెప్పలేక వెను దిరిగాను.

*

పది సంవత్సరాలు గడిచాయి. అంతవరకూ సాహితీరంగంలో శశాంకని బీట్ చేసే రచయిత ఎవరూ రాలేదు. నేను నంబర్ టూగానే ఉంటూ వచ్చాను. సాధ్యమైనంతవరకూ అవకాశం దొరికినప్పుడల్లా శశాంక పై బురద జల్లడానికే ప్రయత్నించేవాడిని.

తరువాత నా స్టాండర్డ్ కారు అమ్మేసి ఫియట్ కారు ఒకటి కొన్నాను. అది అతనికి చూపించాలని నా తాపత్రయం. అది కొన్న మరునాడే శశాంక దగ్గరికి బయలుదేరాను. ఇప్పుడు ప్రస్తుతం నా ప్రయాణం అక్కడికే.

అతని కొత్త ఇల్లు అద్భుతంగా ఉంది. బ్రహ్మాండమైన మొజాయిక్ ఫ్లోర్, వాల్ టూ వాల్ కార్పెట్, ఖరీదయిన ఫర్నిచర్... అదంతా చూశాక నేను పూర్తిగా కుదించుకుపోయాను.

అక్కడి నుంచి వచ్చాక మొట్టమొదటిసారిగా నన్ను నేను ఆత్మపరిశీలన చేసుకున్నాను. అతని అభివృద్ధికి మూలం ఏమిటని శోధించాను. అప్పుడర్థమయింది నాకు. నేను ముందుగా చేయవలసిన పని నా ప్రత్యర్థి స్థానాన్ని దిగజార్చడం కాదు, అతని స్థానాన్ని అధిగమించడం.

నెలకొక నవల ఈజీగా రాసే నేను ఈసారి ఒక మంచి నవల మొదలుపెట్టాను. అది రాయడానికి నాకు దాదాపు సంవత్సరం పట్టింది. అది రాసేటప్పుడు రాత్రీ, పగలూ, తిండీ, నిద్రా ఏదీ గుర్తులేదు నాకు. నా ధ్యేయం ఒక్కటే. దిగజారిపోయిన నా స్థానాన్ని తిరిగి సంపాదించటమే కాదు, సుస్థిరపరచుకోవాలని.

అన్నిటికన్నా ముఖ్య ఉద్దేశం శశాంకని తెర మరుగుకు వెళ్లేలా చేయాలని, అన్నిరకాల మసాలాలు గుప్పించాను. సస్పెన్సు, శృంగారం అన్నీ చొప్పించాను.

కానీ, ఆ నవల నేను ఆశించినంత సక్సెస్‌ను తెచ్చిపెట్టలేదు. ఆర్థికంగా కూడా దానివల్ల నాకెటువంటి లాభమూ కలగలేదు. నా స్థానంలో ఎలాంటి మార్పూ లేదు. నా నవల ఫెయిల్ అవటానికి కారణం తెలిసింది. అందులో 'మనసు' లేదు.

నేను ఊహించిన విధంగా నా నవల శశాంక స్థానాన్ని అధిగమించడానికి ఏమాత్రం ఉపయోగపడక పోయేసరికి నాకేం చేయాలో తోచలేదు. ఆ నవల మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. కనీసం కమర్షియల్‌గా హిట్ కాకపోయినా నేను బాధపడేవాడిని కాదు. మేధావుల్లో పేరు కూడా రాలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏం లాభం?

ఇక తిన్నగా ప్రయత్నించి లాభంలేదనిపించింది. నాకున్న పలుకుబడి అంతా ఉపయోగించి ఆ నవలకు రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు కొనుక్కున్నాను. అందుకు నాకు పాతికవేలకి పైగానే ఖర్చయింది.

అయినా, నేనేమీ బాధపడలేదు. ఖర్చుకన్నా ముఖ్యం అతన్ని అధిగమించడం. అవార్డు ప్రకటించిన తరువాత నాకు బాగా దగ్గరైన ఇద్దరు ఎడిటర్లని పిలిచాను. పబ్లిషర్స్ కూడా వచ్చారు. పెద్ద పార్టీ జరిగింది. వాళ్లు వెళ్లే ముందు అసలు విషయం చెప్పాను. నాకు అవార్డు వచ్చిన సందర్భంగా ఒక సన్మానసభ ఏర్పాటు చేయమంటూ. అందుకు ఖర్చు కూడా నేనే భరిస్తానని చెప్పాను. వాళ్లు సరేనన్నారు. ఈ అభినందన విషయం పేపర్లలో విపరీతమైన ప్రకటనలు గుప్పించాను. ముఖ్య అతిథిగా నా ప్రత్యర్థి శశాంకని పిలవమన్నాను. అంతా అనుకున్నట్టే జరిగింది. నా శ్రేయోభిలాషులు నాకు సన్మానసభ ఏర్పాటుచేశారు. శశాంకను ముఖ్యఅతిథిగా పిలిచారు. థ్రిల్ ఫీలవుతూ ఆడిటోరియం ముందు కారు దిగాను.

కానీ, అక్కడ హాజరైన సాహితీప్రియుల దగ్గర నుండి ప్రముఖుల వరకూ అందరూ శశాంక చుట్టూ మూగి ఉన్నారు. నన్నెవరూ పట్టించుకోలేదు. రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన నన్నొదిలి నిన్నగాక మొన్న వచ్చిన శశాంక ఆటోగ్రాఫుల కోసం ఎగబడే ఆ జనాల్ని చూసి పిచ్చికోపం వచ్చింది. నా ఆనందంలో పడి శశాంక విషయమేదీ పట్టించుకోలేదు.

అసలు విషయం ఆ తరువాత తెలిసింది.



అంతకు ముందురోజే అతనికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

*

అతని స్టేటస్ మరింత పెరిగింది. నేను మాత్రం అవకాశం దొరికితే చాలు, అతన్ని బయటకు లాగాలనే చూసేవాడిని. ఏ చిన్న లొసుగు కూడా దొరకకుండా జాగ్రత్తపడేవాడతను.

తరువాత ఒక కథ రాశాను. అందులో హీరో ఒక రచయిత. అతను అసిస్టెంట్స్‌ను పెట్టుకుని, వారి నుంచి ఫ్రెష్ ఐడియాలు రాబడుతున్నాడనే అభియోగాన్ని శశాంక మీద అన్యాపదేశంగా మోపాను. అతను రాయడనీ, ఘోస్ట్ రైటర్స్ చేత రాయిస్తాడని ప్రచారం చేశాను. కానీ, ఆ అభియోగం కూడా అతని మార్కెట్ మీదగానీ, కెరీర్ మీదగానీ చిన్న మచ్చకూడా వేయలేకపోయింది. కొద్దిరోజులు నేను శశాంక విషయాల్లో తల దూర్చకుండా నా కెరీర్ గురించి ఆలోచించాలనుకున్నాను. రచయితగా నాకు సంతృప్తి నివ్వని నవలలను రాయటం వల్ల నాకెటువంటి లాభమూ కలగదు. అప్పుడు పరిశీలించాను. శశాంక పాఠకుల నాడిని ఎలా పట్టుకోగలిగాడో అర్థమయ్యాక, నేను నా స్టయిల్ మార్చి మరొక నవల రాయాలనుకున్నాను.

రెండు సంవత్సరాల వరకూ విషయ పరిశీలనలో ఉన్నాను. ఆ మధ్యకాలంలో నేను రాసింది ఒకే ఒక్క నవల. అది రాయడానికి కొన్ని వందల పుస్తకాలు రిఫర్ చేయాల్సి వచ్చింది. కొన్ని తెగల జీవితాల్ని పరిశీలించవలసి వచ్చింది. నా ఆశయం ఒక్కటే.

అది- శశాంకని అధిగమించే ఒకే ఒక్క నవల రాయాలని.

*

అది పూర్తయ్యాక తిరిగి వచ్చి, పబ్లిషింగ్‌కిచ్చిన తరువాత నా జీవితంలో అంత టెన్షన్ ఎప్పుడూ అనుభవించలేదు. నష్టం కూడా ఆలోచించకుండా తక్కువ ధర మీద డిస్ట్రిబ్యూటర్స్‌తో అమ్మించాను. అంతే, మొదటి కాపీలు విపరీతంగా అమ్ముడవటం ప్రారంభమైంది. చూస్తుండగానే సెకండ్, థర్డ్ ఎడిషన్స్ కూడా జరిగిపోయాయి..

సరిగ్గా అప్పుడే... నేనే కాదు, ఎవరూ ఊహించని విధంగా నా నవలకి జ్ఞానపీఠ్ అవార్డు ప్రకటించబడింది. శశాంకని అధిగమించే గెలుపు. నేనిప్పుడు నంబర్ వన్ రైటర్ని.

నా పుస్తకాల సర్క్యులేషన్ రెట్టింపు అయింది. జ్ఞానపీఠ్ అవార్డు వచ్చిన నా పుస్తకాన్ని సోమసుందరన్ డైరెక్షన్‌లో సినిమా తీయడానికి అయిదు లక్షలు ఇచ్చి నిర్మాతలు కొనుక్కున్నారు.

నేను అమెరికా యాత్ర చేసి వచ్చాను. ఎక్కడికి వెళ్లినా సన్మాన సభలూ, ఆటోగ్రాఫులూ. పబ్లిషర్స్ దగ్గర నా రాయల్టీ పెంచేసేను. ఎడిటర్స్ నా చుట్టూ తిరుగుతున్నారు.

నా ధ్యేయంలో పడి శశాంక ఏం రాస్తున్నాడో, ఏం చేస్తున్నాడో కూడా పట్టించుకోలేదు. ఇకనుంచీ ఏం రాసినా కూడా అవన్నీ నా రచనల తరువాతే. అది మాత్రం తథ్యం. ఎడిటర్లయినా, డైరెక్టర్లయినా నా రచనలకే మొదటి ప్రిఫరెన్స్ ఇస్తారని తెలుసు. అదే నేను కోరుకున్నది కూడా.

ఇంత విజయం సాధించాక, నేను శశాంక దగ్గరికి బయలుదేరాను. నాకు జ్ఞానపీఠ్ అవార్డు వచ్చిందన్న విషయం అతనికెప్పుడో తెలిసి ఉండొచ్చు. కానీ, నా నోటితో చెప్పి, అతడి కళ్లలో ఈర్ష్య చూడాలని నా ఆశ.

నేనతని ఇంటికి వెళ్లేసరికి అతనా ఇంట్లో లేడు. అది అమ్మేసి ఊరి చివరి తోటలో ఉంటున్నాడని తెలిసింది. ఆశ్చర్యపోయాను. అంతర్లీనంగా ఆనంద పడ్డాను కూడా. గెలుపంటూ రావాలేగానీ, దాన్ని పెనవేసుకుని మిగతా అదృష్టం కూడా కలిసి వస్తుంది అనుకున్నాను.

వెంటనే అతన్ని కలుసుకోవడానికి బయలు దేరాను. దాదాపు సిటీ లిమిట్స్‌లో ఉందా తోట. చిన్నదే అయినా అందంగా ఉంది.

కారు దిగి, గేటు తీసుకుని లోపలికి అడుగు పెట్టాను. అక్కడి వాతావరణం ఒక ఆశ్రమ వాటికలా ఉంది. బాట కిరుపక్కలా పూలచెట్లతో నిండి ఉంది. బాటకెదురుగా ఒక చిన్న కుటీరం. కాస్త దూరంలో ఎడమపక్క చిన్న పాఠశాల. దాని ముందు ప్రార్థన చేస్తున్న విద్యార్థులు. మరోవేపు వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన స్కూల్ ఉంది.

నేను కుటీరం దగ్గరికి వెళ్లేసరికి- అక్కడ చిన్న వరండాలో పద్మాసనం వేసుకుని భగవద్గీత చదువు తున్న శశాంక కనిపించాడు.

అలికిడికి తలెత్తి, నన్ను చూడగానే భగవద్గీతకు సమస్కరించి, "రండి," అన్నాడు. నేను ముందుకు నడిచి అతను చూపించిన చత్రంజి మీద కూర్చున్నాను. అతను కూడా నా ఎదురుగా కూర్చుంటూ, "అవార్డు వచ్చినట్టు పేపర్లో చదివాను. అభినందనలు," అన్నాడు.

"కానీ, నువ్వేమిటిదంతా?" అయోమయంగా అడిగాను. అతను నవ్వి ఊరుకున్నాడు. "అంత ఆస్తి ఏం చేశావ్?"

"ఓల్డ్ మెన్ ట్రస్ట్‌కి విరాళంగా ఇచ్చాను." అతనదే చిరునవ్వుతో చెప్పాడు.

"ఏమిటి?" విస్తుబోయాను.

"అలా అయితే నువ్వు బతికేదెలా?" అన్నాను.

"మనిషి బతకడానికి ఆ మేడలూ, కార్లూ... ఆ హోదా అవేవీ అక్కర్లేదని తెలుసుకున్నాను. నాకోసం ఈమాత్రం చాలనిపించింది. ఇక్కడ నేను కడుపు నిండా తినగలుగుతున్నాను. మిగిలింది. మరికొందరికి పెట్టగలుగుతున్నాను. ఇందులో నాకు చాలా సంతృప్తి దొరుకుతుంది."

ఒక గాఢమైన నిట్టూర్పు వదిలాను. తిరిగి అతనే అన్నాడు, "అక్కడ మన రంగంలో నాకెప్పుడూ అసం తృప్తిగానే ఉండేది. ఒక్కోసారి మన స్థానాన్ని నిలబెట్టు కోవడం కోసం ఆత్మాభిమానం కూడా చంపుకోవాలి. రచయితగా ఎంతో సాధించినా, ఒక మనిషిగా వ్యక్తిత్వాన్ని చంపుకోలేననిపించింది. అందుకే ఎంతో సంఘర్షణ అనుభవించిన అనంతరం ఈ నిర్ణయానికి వచ్చాను."

"మరయితే ఇక రచనారంగం నుంచి నిష్క్ర మించినట్లేనా?"

"పూర్తిగా. ఇక నేనేమీ రాయలేను. అసలు నేనేమీ చదవలేదు. ముందుగా ఈ ప్రపంచాన్ని చదవా లనుకుంటున్నాను. ఈ రాగద్వేషాల మూలం శోధించా లనుకుంటున్నాను. దీనికి మీరు వైరాగ్యమనో, వేదాంతమనో... ఏ పేరు పెట్టుకున్నా నాకభ్యంతరం లేదు. ముందుగా నాలో ఉన్న 'నేను' అనే భావం గురించి తెలుసుకోవాలి. అంతే!"

ఆ తరవాత నేను బయటకు వచ్చాను. కారులో వస్తుంటే ఒక వాక్యం గుర్తొచ్చింది. అతడు రాసిందే.

'జ్ఞానమేమీ లేనప్పుడు నేను గొప్ప జ్ఞానిని అను కున్నాను. కొద్దిగా జ్ఞానమొచ్చాక నా అంత మూర్ఖు డెవడూ లేడని తెలుసుకున్నాను.'

నేను సాంఘికంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనుకున్నాను కానీ, ఎదుగుదల అనేది ఒక వృత్తంలాంటిదనీ, అది మళ్లీ కిందికి వచ్చి బయలు దేరినచోటే ఉంచుతుందని, అదే పరిపూర్ణమయిన వేదాంతమనీ... అతను తెలుసుకున్నంత తొందరగా నేను తెలుసుకోలేకపోయాను.

ఎప్పుడూ నాకన్నా అతనొక అడుగు ముందే ఉన్నాడు. నా కన్నా వెనుక ప్రారంభించాడు. నన్ను దాటి వెళ్లాడు. నాకన్నా తొందరగా 'మానసికంగా' ఎదిగాడు. బహుశా నేను వేదాంతిగా మారొచ్చు. కానీ, అందులో కూడా అతను నాకన్నా ఒక్క అడుగు ముందే ఉన్నాడు.

*ఇండియా టుడే*
*వార్షిక సాహిత్య సంచిక, 1994*




## OUR SERVICES

- USA VISITOR INSURANCE
- INTERNATIONAL TRAVEL INSURANCE
- SCHENGEN / EUROPE INSURANCE
- TRIP CANCELLATION INSURANCE
- INTERNATIONAL STUDENT INSURANCE
- NEW IMMIGRANT INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917-8686
murali@visitorsplaza.com

VISITORS PLAZA
Visitors Medical Insurance Experts

www.visitorsplaza.com | info@visitorsplaza.com
1.800.610.2567

# WE ARE LOOKING

## for FRANCHISEE PARTNERS

CURIE LEARNING

*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

or call on

**703 582 0436 or 703 762 6120**


**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

❖ చంద్రహాస్



# కొసరి పాటల కొసరాజు

కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాల వంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరి పాటలు, జానపద గీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.

కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలి ప్రవేశం, చాలాకాలానికి 'పెద్దమనుషులు సినిమాతోగానీ జరగలేదు. 'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారితీశాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు. మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణీ చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.





# బాపూరమణీయం



తెలుగువారి అవ్యాజమైన ప్రేమను, అభిమానాన్ని పొందిన కళాకారుల్లో బాపు గారి స్థానం మరే చిత్రకారుడికీ లేద నేది నిర్వివాదాంశం. ఆయన గీతల్లో, గీత చుట్టూ ఉన్న రాతల్లో ఉన్న పస, పదును, సౌకుమార్యం, తెలుగుదనం, తెలుగువారి సంస్కృతిలో ఒక అంత ర్భాగంగా ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి.

కేవలం చిత్రకారుడిగానే ఆయన జీవనయానం సాగివున్నా ఆయనను తమ హృదయాల్లో ఆంధ్రులు ఎప్పటికీ దాచుకుని ఉండేవారు.

ఈ గీతలమనిషితో మాటలమనిషి ముళ్లపూడి వెంకటరమణగారి స్నేహం, అదో యోగం.

ఉభయగోదావరిజిల్లాలు మనకు అందించిన ఈ ఇద్దరు అనర్ఘరత్నాలు జీవితాంతం ప్రాణస్నేహితులుగా ఉండిపోవడం వారికీ మనకూ లభించిన ఒక వరం.

ఇవన్నీ చాలనట్టు వీరి భాగస్వామ్యం, స్నేహం, సినీరంగాన్ని కూడా పరిపుష్టం చేయటమేకాక ఎన్నో మంచి చలనచిత్రాలను మనకు మిగిల్చి వెళ్లటం మరో అద్భుతం.

ఒక రచయిత, చిత్ర కారుడు స్నేహితులు అవ్వడం, సినిమాలు తీద్దామని పూనుకోవడం, రచయితే రచనతోబాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టడం, చిత్రకారుడు ఎవరి దగ్గరా శిష్యరికం చేయకుండానే తన చిత్రకళాప్రతిభను చలనచిత్ర మాధ్యమంలోకి అనువదించుకుని మొదటి సినిమాతోనే మంచి దర్శకుడిగా పేరు తెచ్చుకోవడం, ఇవన్నీ ఆలోచిస్తే ఒక అందమైన కలలాగా, వారి జీవితాలే ఒక సినిమాలాగా అనిపిస్తాయి.

సాక్షి (1967), బంగారుపిచిక (1968) వారి మొదటి రెండు సినిమాలు.




బాపురమణలతో కొసరాజు మొదటిసారి పని చేయటం ఈ సినిమాతోనే. ఆయన వ్రాసిన రెండు పాటల్లో ఒకటి మామూలు హాస్యగీతం 'అల్లరి పెడతారే పిల్ల అల్లరి పెడతారే ఆమ్యామ్యామ్యామ్యా...'

లంచానికి, కమిషన్‌కి అల్లు రామలింగయ్యగారి పాత్ర, రమణ వ్రాసిన ఆమ్యామ్యా అన్నమాట ఎంత ప్రసిద్ధి పొందాయో తెలిసిందే.

ఈ సినిమా పతాకసన్నివేశంలో వాళ్ల ఊరికి గుడి మంచిదా బడి మంచిదా అన్నదానిమీద అన్నదమ్ములు



పేరైతే వచ్చింది కాని డబ్బు రాలేదు.

ముచ్చటగా మూడో సినిమా బుద్ధిమంతుడు (1969) గురించి, 'పాము నోట్లోంచి బయటపడి నిచ్చెనెక్కాం' అని వ్రాసుకున్నారు బాపు.

అక్కినేని ద్విపాత్రాభినయంతో, ముళ్లపూడి మాటలతో, ఆరుద్ర, దాశరథి, సినారెర కొసరాజు పాటలతో ఘనవిజయం సాధించిన సినిమా బుద్ధిమంతుడు.

జై శ్రీమద్రమారమణ గోవిందో హా... నాయనలారా
బడిలో ఏముందీ దేవుని గుడిలోనే ఉందీ
భక్తి ముక్తి కావాలంటే మాధవసేవా చెయ్యాలంటే....
బడిలో ఏముందీ దేవుని గుడిలోనే ఉందీ

గుడిలో ఏముందీ బాబూ బడిలోనే ఉందీ
భుక్తి శక్తి కావాలంటే... మానవసేవా చెయ్యాలంటే
గుడిలో ఏముందీ బాబూ బడిలోనే ఉందీ

దేవుడి పేరిట దోపిడి చేసే దళారులెందరో పెరిగారు
ముక్తిమత్తులో భక్తుల ముంచి సర్వం భోంచేస్తున్నారు
నోరులేని ఆ దేవుడు పాపం నీరుగారిపోతున్నాడు...
అయ్యో... ॥గుడిలో॥

చదువుల పేరిట గుమాస్తాలను తయారుచేస్తూ ఉన్నారు
ప్రభువుల్లాగ బ్రతికేవాళ్లను బానిసలుగ చేస్తున్నారు
ఉద్యోగాలకు వేటలాడమని ఊళ్లపైకి తోలేస్తున్నారు
బడిలో ఏముందీ దేవుని గుడిలోనే ఉందీ

చదవకపోతే మనిషి రివ్వున చంద్రుడి పైకి ఎగిరేవాడా
గిరగిర తిరిగి వచ్చేవాడా
దేవుడు చల్లగ చూడకపోతే అక్కడ గల్లంతైపోడా
ఆనవాలు చిక్కేవాడా... ॥బడిలో॥

చదువులుసారం హరియని... హరి కూడా చదవాలని
చదువుల మర్మం హరియని...
ఆ హరికీ గురువుండాలని
హరియే సర్వశమని.... చదువే సర్వస్వమని
హరిభక్తుడు ప్రహ్లాదుడు మునుపే బల్ల గుద్ది చెప్పాడు

ఆ హరియే శ్రీకృష్ణుడుగా వచ్చి
బడిలో కూర్చొని చదివాడు
ఈ బడిలో కూర్చొని చదివాడు
చదివాడు చదివాడు చదివాడు
చదివాడు చదివాడు

(ఇద్దరు నాగేశ్వరరావులు) పోటీపడటం, దానికి కొస రాజు పాట వ్రాయటం, ఆ పాట జనాదరణ పొందటం ఆనాటి ప్రేక్షకులకందరికీ తెలిసిన విషయాలు.

'బడిలో ఏముంది దేవుడి గుడిలోనే ఉంది...' అన్న ఆ పాట సాహిత్యం చూడండి.

దేవుడికైనాసరే బడి, చదువు అవసరం అని తీర్మా నించిన ఈ సినిమా గురించి కొసరాజు వ్రాసుకున్న విషయాలు-

"బుద్ధిమంతుడు చిత్రనిర్మాతలు బాపు-ముళ్ల పూడి వెంకటరమణలు నన్ను పాటలు వ్రాయడానికి పిలిచారు. బడిలో ఏముంది గుడిలో ఏముంది అనే పాట. ఆ క్రిందటి రాత్రంతా కూర్చుని పాట తయారు చేశా.మర్నాడు మెజస్టిక్ స్టూడియోలో రికార్డింగ్. మహదేవన్ మ్యూజిక్. ఘంటసాలగారు పాడటం.

"ఒకవైపు ట్యూన్ చేస్తుంటే, ఒకవైపున ఘంటసాల గారు పాట ప్రాక్టీస్ చేయడం. ఇదంతా గంటల్లో స్టూడియోలో జరగటం, అప్పుడే రికార్డింగ్.

"ఇంత హడావిడిగా తయారైన ఈ పాట ఏమవు తుందని అందరూ సందేహించారు. డబల్ క్యారెక్టర్‌లో నాగేశ్వరరావు మీద చిత్రీకరణ. రిలీజ్ అయింది. అఖండమైన సక్సెస్. ఏది ఎలా జరుగు తుందో ఎవరు చెప్పగలరు."

## 2

బుద్ధిమంతుడు తర్వాత తీసిన బాలరాజు కథ (1970), 'బాగా ఆడింది ఖర్చు రెండు లోపు' అని బాపు




వ్రాసారు. ఇది తమిళంలో అంతకు ముందు సంవ త్సరం వచ్చిన వా రాజా వాకు తెలుగు రీమేక్.



చెప్పో చెప్పోర్భాయి చెప్పో చెప్పు
జరిగేది విప్పి చెప్పు లోకమ్ము కళ్లు విప్పు
ఉన్నదంతా చెప్పు నువ్వు లేనిదంటే తప్పు ॥చె॥

సముద్రమ్ములో నీళ్లు ఉప్పుగుంటవీ
ఆ గట్టుమీద బావినీళ్లు తియ్యగుంటవీ
మనుషుల్లో కొంతమంది మంచివాళ్లు ఉంటారు
అందులోనే కొంతమంది ఆకతాయిలుంటారు ॥చె॥

ఉప్పుకప్పురంబు ఒక్క రీతిగానె వుంటవి
రుచి చూచినపుడె రకము తేలిపోతవి
కాకి కోకిల ఒకటిగ కనబడతాయి
కూత కూసినపుడె దాని జాత బయటపడతదీ ॥చె॥

మహ మహాకృష్ణుడికె నింద వచ్చిందీ
అపనింద వచ్చినపుడె అసలు నిజము తేలింది
కరిగితేనె బంగారపు కాంతి పైకి వస్తుంది
మనిషికి కష్టాలలోనె మంచి బయటపడుతుంది ॥చె॥

చేసిన దొంగ చిక్కడూ కాజేసిన ఘనుడు కనబడడూ
దారినపోయే ఏ దానయ్యో దొంగలిస్టులో పడిపోతాడూ
ఎన్నాళ్లగానో జరుగుతున్నదీ మాటలతోనే మారిపోదదీ ॥చె॥

వేమన్న చెప్పింది వేదవాక్కు
పోతులూరయ్య చెప్పింది సత్యవాక్కు
ఈ బాలరాజు చెప్పింది బ్రహ్మవాక్కు
ఇది కాదన్నవాణ్ణి పట్టి నోరునొక్కు ॥చె॥

ఇందులో ఉన్న ఆరు పాటలు బాపూరమణల ఆస్థానకవి ఆరుద్ర, కొసరాజు చెరిసగం పంచుకున్నారు. అన్నీ ఈ సినిమాలో టైటిల్ రోల్ వేసిన బాలరాజు అన్న ఒక బాలుడి (మాస్టర్ ప్రభాకర్) మీద చిత్రీకరించిన పాటలే. అతనికి పాటల్లో గాత్రదానం చేసింది సుశీల.

'చెప్పో చెప్పోర్భాయి చెప్పో చెప్పు. జరిగేది విప్పి చెప్పు, లోకము కళ్లు విప్పు...' పాట చూస్తే ఇంతకు ముందు చూసిన కనకతార సినిమాలోని 'పట్టో పట్టో ర్భాయి పట్టు, వలేసి బాగ పట్టు, కలేసి బాగ చుట్టు...' గుర్తుకొస్తుంది.

ఉప్పు కప్పురంబు పద్యం, వినాయక చవితి కథలో కృష్ణుడికి నింద రావటం వగైరా విషయాలతో పాటు 'వేమన్న చెప్పింది వేదవాక్కు, పోతులూరయ్య చెప్పింది సత్యవాక్కు, ఈ బాలరాజు చెప్పింది బ్రహ్మ వాక్కు, ఇది కాదన్న వాణ్ణీపట్టి నోరు నొక్కు...' అన్న ముగింపులో వేమనతో పాటు మరోసారి బ్రహ్మంగారిని కూడా తలచి ముక్తాయించిన మంచి పాట ఇది.

అప్పట్లో బాగా వినిపించిన పాట 'అడిగానని అనుకోవద్దు చెప్పకుండ దాటెయ్యొద్దు...' బాలరాజు ఒక స్వామీజీని సందేహాలు అడిగే పాట. ఇందులో కూడా బాలరాజు స్వామీజీతో సభక్తికంగానే చేసే వాదం చిన్న పిల్లలకు సహజంగా వచ్చే సందేహాల స్థాయిలోనే బాగుంటుంది. సముద్రాల వ్రాసిన 'కనులకు దోచి చేతికందని...' పాట గుర్తుకొస్తుంది ఈ పాట వింటే.

ఈ రెండూకాక ఈ సినిమా కోసం కొసరాజు వ్రాసిన మూడో పాట 'ఒకటి రెండు మూడయితే ముద్దు ముద్దు అంతకుమించిన సంతానమైతే వద్దు వద్దు...' అని కుటుంబ నియంత్రణ బోధించే పాట.

మొత్తానికి ఆ రోజుల్లో ఆయనతో ఎక్కువమంది వ్రాయిస్తున్న ఫక్తు హాస్య గీతాలకు మారుగా బాలరాజు కథ సినిమాకు వ్రాసిన మూడు పాటలు హేతువాదం, సమాజ శ్రేయస్సు కోణాల్లోనే సాగుతాయి.

అదే సంవత్సరం (1970) బాపు దర్శకత్వంలో వచ్చిన ఇంటి గౌరవం సినిమాకుగాను కొసరాజు 'బుద్ధి కలిగి ఉండాలమ్మా శ్రద్ధగ చదవాలమ్మా పెద్దలబాటను నడిచీ వృద్ధికి రావాలమ్మా...' అన్న నీతిని బోధించే గీతం వ్రాసారు.

ఈ సినిమా పెద్దగా ఆడలేదు.

అడిగానని అనుకోవద్దు చెప్పకుండ దాటెయ్యొద్దు
ఏమిటీ రహస్యం స్వామీ ఏమిటీ విచిత్రం ॥అడి॥

ఒక్క రాయినీ కాలికిందేసి తొక్కుతు వుంటారెందుకు
యింకొక్క రాతికే చేతులెత్తుకొని మొక్కుతు వుంటారెందుకు
అది వీధిలోన పడి వున్నందుకు
ఇది గుడిలోన బొమ్మై కూర్చున్నందుకు


మనిషికి ఒక పెళ్లే చాలంటూ దేవుడికేటేట పెళ్లెందుకు
ఊరిమీద పడి చందాలెందుకు
లోకులు చూచి తరించుటకు
పలుగాకుల బొజ్జలు పెంచుటకు

మహమ్మదీయులు పిలిచే దేవుడు
క్రైస్తవులంతా కొలిచే దేవుడు
ఏడుకొండలా వెంకటేశ్వరుడు- గోవిందా గోవిందా
శ్రీశైలంలో మల్లిఖార్జునుడు
వారూవీరూ ఒకరేనా వేరువేరుగా వున్నారా?

సర్వవ్యాపి నారాయణుడు ఎక్కడ జూచిన వుంటాడు ఆ
స్వామికొరకే నే శోధిస్తున్నా తీర్థాలన్నీ తిరుగుతువున్నా

ఆఁ అట్టారండి దారికి
అక్కడ యిక్కడ ఎక్కడ జూచిన దేవుడు వుంటాడన్నారు
మీరొక్క దెబ్బతో తేల్చారు
ఎక్కడబడితే అక్కడ వుంటే ఇక్కడకెందుకొచ్చారూ
ఏ రాతిని మొక్కను వచ్చారూ ॥అడి॥





3




సంపూర్ణ రామాయణం (1972) బాపు-రమణల ఆల్‌టైం క్లాసిక్స్‌లో ఒకటి. కమ్యూనిస్టు ఆరుద్ర, ఆస్సె గాడు రమణ, కార్టూనిస్ట్ బాపు, ఎన్టీఆర్ లేని రామాయణమా అని అందరూ మొదట నిరుత్సాహపరిచినా విడుదలైన తర్వాత కనకవర్షం కురిపించిన సినిమా.

"అల్లు రామలింగయ్యగారికి మేమంటే తగని వాత్సల్యం. ఆయన లేనిదే సినిమా తీసేవాళ్లం కాదు. 'మరి నాకు రామాయణంలో వేషం ఇవ్వలేదేం?' అని నిలదీశారు. ఒక మంచి వేషమే అనుకొన్నాంగానీ పొట్టిగా ఉంటారని మానుకొన్నాం. "ఏమిటా వేషం? ఎవరిది?" అన్నారు కుతూహలంగా. 'శ్రీ రాముడు' అన్నాం." అని ఈ సినిమా గురించి సరదాగా చెప్పారు బాపు.

ముప్పయ్యారు పాటలు, పద్యాలు, శ్లోకాలు ఉన్న ఈ సినిమాలో ఆరుద్ర, దేవులపల్లి, సినారె, దాశరథి, గబ్బిట, పానుగంటి మొదలైనవారి సాహిత్యం గొప్పగా ఉంటుంది. బాపు-రమణల రామభక్తిని సారస్వతాభిలాషని తెలియజేస్తుంది.

అయితే తెలుగు సినీబ్రహ్మలు గతంలో సృష్టించిన అనితరసాధ్యమైన పౌరాణికాలకు రాజేశ్వరరావు, పెండ్యాల, ఘంటసాల మొదలైన మహామహులు చేసిన సంగీతం ముందు ఈ సినిమాకు మహదేవన్ చేసిన సంగీతం సరితూగలేదనే చెప్పాలి. ఒక దశాబ్దం ముందు మరో రామభక్తి సామ్రాజ్యం లవకుశను తన స్వరరచనతో అజరామరం చేసిన ఘంటసాల, ఈ సినిమాకుగాను పాడిన ప్రతి పాట, పద్యం మాత్రం గొప్పగా ఉంటాయి. ఈసరికి ఆయన కంఠం, ఆరోగ్యం ఎంత సహకరించకపోయినా కేవలం ఆయన వల్లే (మాధవపెద్ది కూడా) ఈ సినిమాలో ఆ మాత్రం పాటలు బాగున్నాయి అనిపిస్తుంది. ఎప్పుడూ నాయకులకు పాడే ఘంటసాల ఈ సినిమాలో దాదాపు అన్ని పాటలు, పద్యాలు వానరులు, వశిష్ఠుడు, గుహుడు వంటి సహాయ పాత్రలకు పాడటం ఒక విశేషం. అయినప్పటికీ ఈ సినిమా చూస్తున్నంత సేపు ఆయన గొంతు వినిపించినప్పుడల్లా ప్రాణం లేచి వస్తుంది.

ఇందుకు చక్కని ఉదాహరణ- 'రామయ తండ్రి ఓ రామయ తండ్రి...' ఈ చిత్రానికి కొసరాజు వ్రాసిన ఒకే ఒక్క పాట.

ఆనాటినుండి ఈనాటికి వరకు సంపూర్ణ రామాయణం సినిమా తలచుకున్నప్పుడల్లా ఎక్కువమందికి గుర్తొచ్చే పాట ఇది. చక్కని తేలిక మాటలతో, పల్లె పదాల సౌకుమార్యంతో కొసరాజు వ్రాసిన పాటకు జానపద బాణీలో మహదేవన్ హుషారైన వరుస కట్టారు.

గుహుడు ఎప్పుడూ రాముని అంతకుమునుపు చూసి ఉండడు, రాముడి ఘనకార్యాలు కథలు కథలుగా విని ఆయనపట్ల భక్తి పెంపొందించుకున్నాడు అన్నట్టుగా కొసరాజు వ్రాసిన చరణాలు ఎంతో సహజంగా ఉంటాయి.

ఆసేతుహిమాచలం తరతరాల భారతీయులు సీతారాములను సాక్షాత్తు తల్లిదండ్రులుగా భావిస్తారు. ఇంత ఆత్మీయ భక్తికి మిగతా ఏ దేవుడు నోచుకోలేదంటే అతిశయోక్తి కాదు.

'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మా తండ్రి' అని త్యాగరాజస్వామి వసంతరాగంలో ఆలపించారు. ఈనాటి వాళ్లే కాదు, ఆ కాలంలో కూడా అంతే అన్నట్టు

రామయ తండ్రీ! ఓ రామయ తండ్రీ!
మా నోములన్నీ పండినాయి రామయ తండ్రి
మా సామివంటే నువ్వేలే రామయ తండ్రి ॥రామ॥

తాటకిని ఒక్కేటున కూల్చావంట
శివుని విల్లు ఒక దెబ్బకే ఇరిశావంట ॥తాట॥
పరశరాముడంతవోణ్ణి పారదరిమినావంట
ఆ కతలు సెప్పుతుంటే విని ఒళ్లు మరిచిపోతుంట ॥రామ॥

ఆగు బాబూ ఆగు!
అయ్యా నే వత్తుండా! బాబూ నే వత్తుండ ॥అయ్యా॥
నీ కాలుదుమ్ము సోకి రాయి ఆడది అయినాదంట
నాకు తెలుసులే!
నా నావ మీద కాలు పెడితే యేమౌతాదో తంట ॥నీ॥
దయజూపి ఒక్కసారి కాళ్లు కడగనీయమంట
మూడు మూర్తులా నువ్వు నారాయణ మూర్తివంట ॥రా॥



అందరినీ దరిజేర్చు మారాజువే
అద్దరినీ చేర్చమని అడుగుతుండావే ॥అంద॥
నువు దాటలేక కాదులే రామయ తండ్రీ
నువు దాటలేక కాదులే రామయ తండ్రీ
నన్ను దయజూడగ వచ్చావు రామయ తండ్రి

హైలెస్సా రేలో హైలెస్సా - హైలెస్సా రేలో హైలెస్సా
హైలెస్సా రేలో హైలెస్సా - హైలెస్సా రేలో హైలెస్సా

రాముణ్ణి తండ్రీ అని గుహుడు సంబోధిస్తూ పాడటం జనసామాన్యానికి ఎంతో నచ్చే అంశం.

ఈ సందర్భంగా 1966లో వచ్చిన పాదుకా పట్టాభిషేకం సినిమాలోని 'రామయ్య తండ్రి రఘు రామయ్య తండ్రి...' అన్న పాటను జ్ఞాపకం చేసుకోవాలి. సంపూర్ణ రామాయణం సినిమా వచ్చిన కొన్నేళ్లకి రామయ తండ్రి అన్న పేరుతో ఒక సినిమానే వచ్చింది.

**4**


అందాలరాముడు (1973) సినిమా ఊహే అందమైనది.

బస్సుల్లో రైళ్లలో కాకుండా గోదావరి మీద లాంచీలో భద్రాచల ప్రయాణం, ముళ్లపూడి మునుపు తన కథల్లో సృష్టించిన ప్రపంచం తెర మీద కనపడటం, మధ్యతరగతి మనుషులు, తీతా, అప్పారావులాంటి పాత్రలు, ఎవర్‌గ్రీన్ అక్కినేని, సంగీతం పట్ల దర్శక నిర్మాతలకున్న ఆసక్తికి మరో ఉదాహరణగా ఏకంగా 13 పాటలు, పద్యాలు, కీర్తనలు, ఇన్ని ఉన్నా సినిమా నిరాశపరిచింది.

పై హంగులన్నిటి మూలంగానూ, పైగా సంపూర్ణ రామాయణం విజయంవల్లనూ, బాపు-రమణల సినిమాల విషయంలో పెరిగిపోయిన అంచనాలు ఒక కారణం అయి ఉండవచ్చు.

మహదేవన్ సంగీతం, అప్పుడే వృద్ధిలోకి వస్తున్న రామకృష్ణ గాత్రం ఈ అంచనాల భారాన్ని మోయలేకపోయాయి.

నాగేశ్వర్రావు తన పాత్రతోపాటు, కొండొకచో తన పాత్రకంటే ఎక్కువగా ఘంటసాల, సావిత్రి, రంగారావు, రాజేశ్వరరావు, వాణిశ్రీ మొదలైన కళాకారుల





సమూహ భోజనంబు... సంతోషమైన విందు...
అంతస్తులన్ని బందు... అహహ్హా ఏమనందు
సమూహ భోజనంబు... సంతోషమైన విందు...
అంతస్తులన్ని బందు... అహహ్హా ఏమనందు

గోదారి గంగ నీరు తాగేరు కలిసి మీరు...
అంగట్లో అమ్మ బియ్యం కొంటారు కలిసి మీరు
ఆ నీటితోనె బియ్యం వండగనె వచ్చు కయ్యం...
అబ్బా ఇదేమి న్యాయం బహు చెడ్డ సాంప్రదాయం...
ఈ గొణుగుచున్న ఘనులు... కడు మూర్ఖశిఖామణులు

సమూహ భోజనంబు... సంతోషమైన విందు
అంతస్తులన్ని బందు... అహహ్హా ఏమనందు

అరె..హ! ఆస్పత్రి మందులందు అంటేమి కానబడదు...
ఇస్కూల్లొ చదువునపుడు పుస్తకము మైలబడదు
కాదప్ప అల్లాటప్ప ఇహ చెల్లదు మీ గొప్ప...
కాలమ్ము మారెనప్పా ఓ వెర్రివెంగళప్పా...
ఆలోచనలను పెంచు... ఆవేశములను దించు

సమూహ భోజనంబు... సంతోషమైన విందు
అంతస్తులన్ని బందు... అహహ్హా ఏమనందు

దేవుడికి మొక్కునపుడు హోటల్లో మెక్కునపుడు... రైళ్లల్లో
ఎక్కునపుడు బస్సుల్లో చిక్కునపుడు
హెచ్చన్న మాటరాదు తగ్గన్న మాటలేదు...
సహపంక్తి భోజనాన కొంపేమి మునిగిపోదు...
కోపాలు సర్దుకోండి... సాపాటు పంచుకోండి ॥సమూ॥

ప్రతిభను శక్తివంతంగా వాడుకోవడంలో దిట్ట. ఇది ఆయన విజయ రహస్యాలలో ఒకటి. అందాలరాముడు సినిమాలో భారం అంతా ఆయన మీదనే ఉంటుంది. మొదటినుండి చివరిదాకా ప్రతి సన్నివేశంలోనూ ఆయన ఉంటారు. చాలా పాటల్లో డాన్సులతో, ఘంటసాల సహాయం లేకుండా ప్రేక్షకులను ఆకట్టుకోవాలి. హీరోయిన్‌తో ఎక్కువ డ్యూయెట్లు, భామలతో క్లబ్బు పాటలు లేవు. ఆయన పరిమితులు కొంత ఎక్స్‌పోజ్ అయ్యాయి అనిపిస్తుంది.

ఏది ఏమైనా మళ్లీ మళ్లీ చూస్తే ఈ సినిమాలో ఆస్వాదించడానికి కావలసినంత సామాగ్రి ఉంది. శేఖర్ కమ్ముల తను తీసిన గోదావరి మొదలైన సినిమాలకు అందాలరాముడు బాపు ప్రేరణగా చెప్పారు.

"ఫస్ట్ రిలీజ్ నిరాశ కలిగించినా రెండో రిలీజ్ నుంచి హౌస్‌ఫుల్స్‌తో ఆడింది.

"నాకు బడే గులాం ఆలీఖాన్, మహదీ హసన్ల పాటలు మహా ఇష్టం. సినిమాలో మధ్యతరగతివాళ్లుండే పంచవటి కాలనీలోకి హీరోయిన్ వస్తుంది. సమయం మధ్యాహ్నం. కాలనీ టాప్ యాంగిల్ లాంగ్ షాట్- దూరంగా రేడియో సంగీతం వినబడుతూ ఉంటుంది. ఏవిటో తెలుసా, పైన చెప్పిన ఇద్దరు గంధర్వుల పాటలు," అని బాపు వ్రాసుకున్నారు ఈ సినిమా గురించి.

ఇందులో కొసరాజు రెండు పాటలు వ్రాసారు. 'భజన చేసే విధము తెలియండి...' అన్న కోలాటం పాట ఒకటి.


ఇదిగాక వివాహ భోజనంబు బాణీలో 'సమూహ భోజనంబు సంతోషమైన విందు...' అన్న వనభోజనాల పాట ఇంకొంచెం బాగుంటుంది. ఆ పాట సాహిత్యం చూడండి.


పేదాగొప్పా తేడాలు, ఆచారాలు, మడి, అంటు సొంట్లు, ఇవన్నీ కూడా ప్రాణంమీదకి వచ్చినప్పుడు, అవసరార్థం మనిషి పక్కన పెట్టేసే విషయాలే అని సరదాగా చెబుతుందీ పాట.

## 5

శ్రీరామాంజనేయ యుద్ధం (1975) సినిమా గురించి బాపు-

"తదుపరి శ్రీరామాంజనేయ యుద్ధం. ప్రొడ్యూసరుగారి ఆజ్ఞలననుసరించి నాటకఫక్కీలో, పద్యాలతో దోస్తీ హిందీ సినిమా పాటల వరసలతో సాగుతుంది," అని మాత్రం చెప్పుకున్నారు.




ఆయనకు సృజనాత్మక తృప్తి ఈ సినిమా ఇవ్వలేదనుకోవడంలో తప్పులేదు. కాని రామారావుగారు సినీరంగాన్ని రారాజులా ఏలిన రోజుల్లో ఆయనతో బాపు పని చెయ్యడం ఈ ఒక్కసారే. మళ్లీ ఎన్టీయార్ వృద్ధాప్యంలో శ్రీనాథ కవిసార్వభౌమ తీసినప్పుడే బాపూ రమణలు ఆయనతో మళ్లీ పనిచేయడం.

ఈ సినిమాలో కొసరాజు 'జయతు జయతు శ్రీరామారామా జానకిరామా జగదభిరామా పావన నామా భండనభీమా పట్టాభిరామా...' అనే సాకీతో 'వచ్చింది వచ్చింది రామరాజ్యం' అన్న పాట రాశారు. ఈ పాట చూస్తే లవకుశలో కొసరాజే వ్రాసిన 'రామన్న రాముడు కోదండరాముడు శ్రీరామచంద్రుడు వచ్చాడురా...' పాట గుర్తుకొస్తుంది. సన్నివేశం ఒకటే. సీతారామ పట్టాభిషేకం, అయోధ్యావాసుల కోలాహలం.



వీటితోపాటు పట్టాభిషేకానికి వచ్చిన వానర మూకలు చేసే అల్లరి కూడా 'పప్పు, దప్పళం మనకు పండుతుందిరా, జోరుజోరు పరమాన్నం జుర్రు

జయతు జయతు శ్రీరామా రామా!
జానకిరామా - జగదభిరామా
పావననామా - భండన భీమా పట్టాభిరామా!

వచ్చింది వచ్చింది రామరాజ్యం
శ్రీరామయ్య పాలించు చల్లని రాజ్యం
సంపదలను తెచ్చింది - సౌఖ్యాలను యిచ్చింది
భూలోకానికి స్వర్గం దిగివచ్చింది ॥వచ్చింది॥

అయోధ్యరాముడు ఇతడేలే! అవతారమూర్తి ఇతడేలే

నారాయణుడే వచ్చి జన్మించాడు
నాలుగు కాళ్లతో ధర్మం నడిపిస్తాడు ॥నారా॥
హరే-హరే హరే-హరే

నెలకు మూడు వానలు నిలబడి కురియురా
పచ్చగ పైరు పెరిగి పంటలు పండురా ॥నెలకు॥

అడిగినన్ని గుమ్మపాలు ఆవులు పిందురా
కరువు కాటకాల కనలుచోటే లేకుండురా॥వచ్చింది॥

పప్పు ధప్పళ్లమ్మ మనకు పడుతుందిరా
జోరుజోరు పరమాన్నం జుర్రుతామురా
జుట్టు-జుట్టు జుట్టు-జుట్టు

బలే బలే తియ్య మామిడిపండ్ల విందురా
ఎగురు - పైకెగురు ఎగురు-పైకెగురు
ఎగురు ఎగురు ఎగురు ఎగురు

దాముర' అన్న చివరి పంక్తుల్లో కనపడుతుంది.

మళ్లీ లవకుశ ప్రస్తావన వచ్చింది కనుక ఒకమాట చెప్పుకోవాలి. ఉత్తర రామాయణాన్ని పోలిన సాంఘిక కథతో ముత్యాలముగ్గు (1975) తీశారు బాపు రమణలు. అందులో ఒక సన్నివేశం గురించి బాపు ఇలా వ్రాసుకున్నారు.

"...మావగారికి భోజనం పెట్టి పెరట్లో పక్కవేసి వరండాలో స్తంభానికానుకుని నించుని అనలేక అనలేక, 'ఆ... ఆ ఆయన బావున్నారా,' అంటుంది.


"ఆవిడ నించోవడం- మెల్లిగా తనకి అన్యాయం చేసిన భర్త కుశలం అడగడం ఎక్కడిదో గుర్తుందా? లవకుశ అనే చిత్రరాజంలోది. రాముడు వదిలేసిన సీత వాల్మీకి ఆశ్రమంలో ఇద్దరు పిల్లల్నీ పెంచుకుంటోంది. రాముడు తలపెట్టిన యాగానికి మంత్రి వాల్మీకికి ఆహ్వానం తెస్తాడు.

"సీత (అంజలీదేవి) ని చూసి తెల్లబోతాడు. ఆవిడ ఇలాగే నించుని అనలేక అనలేక, 'ఆ ఆయన బావున్నారా,' అని అడుగుతుంది. ఆ షాట్ సి. పుల్లయ్య గారికి నా హోమేజ్."

అఖండ విజయం సాధించిన ముత్యాలముగ్గు సినిమాలో కొసరాజు పాటలు వ్రాయలేదు.

## 6

బి.ఎన్. రెడ్డి సినిమాల గురించి చెప్పుకున్నప్పుడు, విజయావారికి కొసరాజు ఒకే ఒక పాట వ్రాశారని చెప్పుకున్నాం. అది బాపు దర్శకత్వంలోనే జరిగింది.



విజయా సంస్థ విజయపథానికి ఆఖరి మజిలీగా చక్రపాణి ఆధ్వర్యంలో తీసిన చివరి సినిమా శ్రీరాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ (1976) కోసం కొసరాజు వ్రాసిన 'ఏటి గట్టు పోలేరమ్మా...' అని సాగే జాతర పాట చూసే ముందు, చక్రపాణి గారితో పనిచెయ్యడం గురించి బాపు ఏమన్నారో ఒకసారి చూడండి.

"1976లో మహనీయుడు చక్రపాణిగారికి అసిస్టెంట్‌గా చరిత్రాత్మకమైన విజయాసంస్థలో పని చేసే అదృష్టం కలిగింది.



ఏటిగట్టు పోలేరమ్మో - నిన్ను ఏటేటా కొలిచేవమ్మో
నీకు ఏటపోతు నిచ్చేవమ్మో
కన్నెర్ర చెయ్యవద్దు - నీ కత్తి నూరవద్దు
కన్నతల్లివని నిన్ను తలుచుకుందుమేపొద్దు ॥ఏటి॥

గుండె ఝల్లుమనిపించు నీ రూపు
అమ్మ కొట్టవచ్చినట్టుండు నీ చూపు
అమ్మలగన్నమ్మ - ఆంకాళ శక్తివమ్మ
నీకన్నా దైవం - ఈ లోకంలో లేదమ్మా ॥ఏటి॥

ముడుపులుగట్టి మొక్కేవాళ్లను
ముందు నిలిపి కాపాడేవమ్మా
కుంభాలను చెల్లించేవాళ్లకు కోరిక లిచ్చేవమ్మా
ఆపదలను తీర్చేవమ్మా - మమ్మాదుకునే దేవతవమ్మా
సంబరాలతో చిందులు తొక్కి జాతర చేస్తామే
మాయమ్మా ॥ఏటి॥

మహిషాసురుని బట్టి మర్దించినావు
ఊరూర నీ మహిమ చూపించినావు
నిన్ను గొల్వనివాళ్ల నిన్ను నమ్మనివాళ్ల
బలిబలోయని పట్టి తలలు రాల్చేవమ్మో

"వారికి తన సినిమా అంటేనే ఎంత శ్రద్ధంటే ఓ మారు 'బాపూ షాటు తీసెయ్. బాత్ రూంకి వెళ్లొస్తా,' అని వెళ్లొచ్చారు.

"షాట్ తీసేశావా?"

"తీశా సార్."

"ఏం నేనొచ్చేదాకా ఆగలేవా."

ఒక్క కేవీ రెడ్డి తప్ప, యల్వీ ప్రసాద్ వంటి దిగ్గంతులతో సహా అందరు దర్శకులూ విజయా సినిమాల్లో చక్రపాణి చెప్పినట్టే తీసేవారు. ఆయన పట్ల గౌరవంతో రాజేశ్వరివిలాస్ కాఫీ క్లబ్ సినిమా పేర్లలో 'సంచాలకుడు చక్రపాణి సహకారం బాపు' అని వేయించారు బాపు.

పాట దగ్గరికొస్తే 'ఏటిగట్టు పోలేరమ్మ' పోలేరమ్మ ముడుపు పాట.

కొసరాజు వ్రాసిన ఈ అరుదైన గ్రామదేవత పాట రచనాపరంగానేగాక పెండ్యాల స్వరరచనాపరంగా కూడా బాగుంటుంది. ఆ సన్నివేశానికి సరిగ్గా సరిపోతుంది.

క్రైస్తవం తీసుకున్న భారతీయులకు వారి మతాధికారులు మౌఢ్యాన్ని, ఛాందసాన్ని, అలాగే సనాతన ఆచారాలు, నమ్మకాల పట్ల వ్యతిరేకతనూ, భయాన్నీ నూరిపొయ్యడం కొన్ని సందర్భాల్లో చూస్తూ వుంటాం. ఇక్కడ క్రైస్తవుడయ్యుండీ, పొట్టకూటి కోసం జందెం వేసుకుని బ్రాహ్మణుల దగ్గర పనిచేసే మత్తయ్య (కృష్ణ)కు పోలేరమ్మ గుడికి వెళ్లమనగానే భయంతో పీడకల వస్తుంది. అతనికి యజమాని కూతురంటే కొంత కంగారు కూడా. వీటికి, గ్రామదేవతల చుట్టూ వుండే నమ్మకాలు, బలులకు ముడిపెట్టి కొసరాజు సార్థకంగా ఈ పాట వ్రాశారు.

మహోజ్జ్వలమైన విజయాసంస్థ యశోరోచిర్నివహం అప్పటికే చాలా సంవత్సరాలుగా తగ్గుతూ వచ్చింది. చక్రపాణి మరణం తర్వాత విడుదలైన శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్ నిరాశపరచింది. పెండ్యాల చేసిన సంగీతం మాత్రం నిలబడింది. కథకు అప్రధానమైన ఈ పాట అంతగా జనంలోకి వెళ్లలేదు.



## 7

మన ఊరి పాండవులు (1978) బాపురమణలు తీసిన గొప్ప సినిమాలలో ఒకటి. ఫైట్లు, డాన్సులు వంటి మసాలా లేకపోయినా ప్రేక్షకాదరణ దండిగా గైకొన్న చిత్రం.

ఈ సినిమా గురించి బాపు గారు చెప్పిన కొన్ని మాటలు.

"ఇహ మనవూరి పాండవులు. మాతృక పుట్టన్న గారి కన్నడ సినిమా అయినా రమణగారు కథనం బాగా మార్చి కృష్ణుడి పాత్ర ప్రవేశపెట్టారు. కృష్ణంరాజుగారు ఆ పాత్రకి అద్భుతంగా సరిపోయారు. ఇదే సినిమా హమ్ పాంచ్ పేరిట హిందీలో తీసినపుడు ఆ వేషం వేసిన సంజీవ్‌కపూర్ అంతటివాడు, 'I can never replace that telugu boy with his smiling eyes' అనేవారు. ఆరుద్రగారి 'సిత్రాలు సేయరా శివుడో శివుడా నువు మందేసి పాడరా నరుడా నరుడా...' పాట గుర్తుందా?

"నిర్మాత జయకృష్ణగారొచ్చి- 'అర్జునుడి వేషానికి ఓ కుర్రాడొచ్చాడు చూడండి. మొగాడికి అంత పెద్ద కన్నుండదు,' అన్నారు. ఆ వచ్చినవాడు చిరంజీవి! పాండవులు ఆయన రెండో చిత్రం."

ఈ సినిమాకోసం కొసరాజు రెండు పాటలు రాశారు. మొదటిది 'కదిలిందయ్యో రధము...' పేర్లు పడేటప్పుడు ఊరంతా సంబరాలు చేసుకుంటుంటే, ముఖ్యపాత్రలు, వాళ్ల మధ్య స్పర్థలు పరిచయమయ్యే పాట. కొసరాజు పాటల్లో చిరంజీవి కనపడటం ఇదే మొదటిసారి. ఆరోజుకే డాన్స్ అన్నా స్టెప్స్ అన్నా ఆయనకున్న ఇష్టం, ఈజ్ ఈ పాటలో కనపడతాయి.

ఈ వ్యాసాన్ని మనవూరి పాండవులు లోని 'నల్లా నల్లని మబ్బుల్లోన లగ్గో పిల్లా...' పాటతో ముగిద్దాం.

జి. ఆనంద్, ఎస్.పి. శైలజ చాలా బాగా పాడిన ఈ పాటకు మహదేవన్ సంగీతం చాలా బాగుంటుంది (అసలు ఈ సినిమాలో అన్ని పాటలూ బాగుంటాయి).



కదిలిందయో రథము కదిలిందయో
దొరగారు చెయ్యేస్తే కదిలిందయ్యా...
పాపిష్టివాళ్ల గుండె పగిలిందయ్యో
పుణ్యాత్ముల పంట పండిందయ్యో ॥కదిలింద॥

నల్లానల్లని ఓ గోపాలుడా గోపెమ్మలతో ఆడు భూపాలుడు
గోవిందా... గోపాల - గోవింద... గోపాల
గోవిందా... గోవింద
చీరలు ఒలిచినవాడా - సొమ్ములు దోచినవాడా
రాసలీల లోన దేలు మోసగాడా
రకరకాల మాయదారి వేషగాడా ॥కదిలింద॥

మేళాలు తాళాలు మోగాయి
తిరణాల సంబరాలు సాగాయి
అవతార పురుషుడు - ఆర్భాటరాయుడు
యింటింటికీ తానే వస్తున్నాడు
కోరుకున్న వరాలు తెస్తున్నాడు ॥కదిలింద॥

హరిల్లో రంగ హరి హరి హరి
చెయ్యి వెయ్యటం నీ వంతు చేరి లాగడం మా వంతు
పొలాలు దున్నుట మా వంతు పలావు మెక్కుట మీ వంతు
బక్క చిక్కడం మా వంతు బలిసి తిరగడం మీవంతు
కూడబెట్టడం మా వంతు కొల్లగొట్టడం మీ వంతు
సేవలు చెయ్యడం మా వంతు -
మాకు దోవ జూపడం దొరవంతు...
గోవిందా... గోవింద

ప్రసాద్‌బాబు, గీతల మీద సహజసుందరంగా బాపు ఈ పాట చిత్రీకరించారు- ఏమాత్రం మేకప్ లేకుండా అంత ఆకర్షణీయంగా బాపు మాత్రమే తీయగలరు. గీతకు ఇది మొదటి సినిమా.

అభిరుచులు ప్రమాణాలు ఆసరికి 70వ దశకం లో దిగజారిపోతున్నాయి. విశ్వనాథ్‌తోబాటు విలువలకు కట్టుబడి కళాత్మకంగా తనదైన బాణీలో చక్కని, నేల విడిచి సాము చేయని సినిమాలను అందించిన బాపుతో కొసరాజు భాగస్వామ్యం ఈ సినిమా తర్వాత కనిపించదు.

ఈ వ్యాసంలో మనం చూసిన పాటల్లో బహుశా ఎక్కువ ప్రజాదరణ పొందింది రామయ తండ్రి.

కడిగిన ముత్యంలా ముద్దుగా ఉండేది ఈ నల్ల నల్లని మబ్బులు పాట. లగ్గు అంటే మంచి, శుభం, సంతోషం. ఈ పాటంతా లగ్గే.

నల్ల నల్లని మబ్బులోనా లగ్గో పిల్లా
తెల్ల తెల్లని చందమామ లగ్గో పిల్ల ॥నల్లా॥

కొప్పులోన మల్లెపూవులు ఘుమఘుమలాడుతుంటే
చేతినున్న చిట్టి గాజులు ఘల్లు ఘల్లుమంటుంటే
అబ్బబ్బా..హబ్బబ్బా నా వళ్లు ఝల్లుమంటున్నాదే ॥నల్లా॥

మంచినీళ్ల బావి కాడ లగ్గో మావా
మాటా మాటా కలిసిందే లగ్గో మావా ॥మంచి॥

సింగపూరు రంగు సీర మోజుమను ఇస్తవా
లక్కవరం తిరనాల్లో ముక్కెర కొని ఇస్తావా
కాపవరం సంత నుంచీ కడియాలు తెస్తావా ॥మంచి॥

మొవ్వాకు చీర పెడతా ముక్కు మీద...
ఊఁ..ముక్కు మీద.. ముద్దెడతా... ఏయ్..

కాపవరం హోటలు కాడా కాఫీ నీలు తాపిస్తా
మొవ్వాకు చీర పెడతా ముక్కు మీద ముద్దెడతా
కాపవరం హోటలు కాడా కాఫీ నీలు తాపిస్తా
దొరగారు... మా దొరగారు సయ్యంటే సరదాలు తీరుస్తా
దొరగారు సయ్యంటే సరదాలు తీరుస్తా

ఛీ పో! నీ దొర పేరు వింటూ ఉంటే ఒళ్లుమంటా
సరదాలు సరసాలు వద్దు పొమ్మంటా
ఛీ ఛీ ఫో! నీ దొర పేరు వింటూ ఉంటే ఒళ్లుమంటా
సరదాలు సరసాలు వద్దు పొమ్మంటా
నువ్వే నా దొరవంటా - నిన్నే కళ్లకద్దుకుంటా

అల్లా అల్లా నువ్వంటే సిగ్గో పిల్లా
ఇల్లా ఇల్లా ఎత్తుకుంటా లగ్గో పిల్లా ॥అల్లా॥
ఓసి లగ్గో పిల్లా ఓహో లగ్గో పిల్ల



# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

in association with **ShreyasET**

**Presents**

SHREYAS



**JAY TALLURI**
President - TANA

**RAVI POTLURI**
Secretary - TANA

# MINI MOVIE CHALLENGE

## ARE YOU AN ASPIRING FILM MAKER?
DO YOU WANT TO SHOWCASE YOUR WORK TO THE WORLD

HERE IS THE **RIGHT OPPORTUNITY** TO SHOW YOUR **TALENT**

Your Movie will be presented in

**ET Originals on ShreyasET App**

The maximum Viewed & Shared will be Picked up by famous film makers

**Win an Opportunity to Direct your Next Film**

and get presented by them in their World Theaters

**Submit your Entries here: bitly/MiniMoviesShreyasET**

FIRST 3 BEST MOVIES SHOT IN USA WILL GET CASH PRIZES...

**Terms and conditions:**

- Movie length should be in between 20 - 60 min.
- The final video must be MP3/MOV/MPEG-4 Format along with posters (Open files/psd, and Trailers.
- All Genres are accepted
- Conent will be Curated by a special committee.
- ★ Note :You can submit the content even if it is presented on other platforms

**Submission Deadline: 15th-August 2020**

For Further Details Contact: SUNIL PANTRA - TANA Cultural Coordinator : (248) 469.2349

మళ్లీ
# పాలమారిన జ్ఞాపకాలు

## లైబ్రరీ మేష్టారు





తూర్పు గోదావరి జిల్లా బలభద్ర పురంలో పుట్టిన వంశీ సినిమా దర్శకులుగా ప్రసిద్ధులు. మొదటి సినిమా మంచుపల్లకి. ఆ తర్వాత తన 'మహల్లో కోకిల' నవలను 'సితార' సినిమాగా తీసి విజయం సాధించారు. 26 సినిమాలు తీశారు. అప్పుడో కథ, ఇప్పుడో నవల రాసిన వంశీ ఆ తర్వాత రాసిన 'పసలపూడి కథలు', 'మా దిగువ గోదావరి కథలు' అనేక ప్రచురణలు పొంది ఆయనను పాపులర్ రచయితను చేశాయి. ఏడాది పైగా స్వాతి వార పత్రికలో ప్రచురితమవుతూ, జనాదరణ పొందిన వీరి 'పాలమారిన జ్ఞాపకాలు' తానాపత్రిక పాఠకుల కోసం...

అసలెక్కడికి బయల్దేరుతున్నామో చెప్పకుండా పిచ్చి తాతారెడ్డి షాపులో అద్దె సైకిలు తీసేసుకుని పద మన్నాడు బెన్నిబాబుగాడు.

"ఎక్కడికో చెప్పకుండా నేను రాను," అన్నాను.

"నేను చెప్పనెహె... వస్తావా రావా?" అన్నాడు.

"రాను."

"ఎందుకు రావురా?"

"మాచారందాకా పర్లేదుగానీ మండపేటదాకా అయితే రానుగాక రాను."

"ఎందుకనడుతున్నాను?"

"సగం దూరం కూడా వెళ్లకుండానే దిగిపోయి నన్ను తొక్కమంటా ఎనకాల కూర్చుని, ఎదవ స్టోనేసుకుని ఎదవ పాటలందుకుంటావు."

"నా స్టోను అంత ఛెండాలంగా ఉంటదా?"

"ఔను... దానికంటే గంగిరెడ్లోళ్ల బాకా నయ్యం."

"అన్నపూర్ణా టాకీసులో 'నేనంటే నేనే' సినిమాకి తీసుకెళ్లేను... భూషణంగారి నేషనల్ ఐస్ పార్లర్లో రోజ్ మిల్క్ ఇప్పించేను... స్టేట్ బేంక్ దగ్గర రాఘవ హొటల్లో బంగాళదుంపల కుర్మాతో చపాతీ పెట్టించేను... వచ్చే వారం కాకినాడ తీసుకెళ్లి వెంకటేశ్వరా దియేటర్లో 'అమాయకురాలు' సినేమా చూపిద్దామనుకుంటున్నాను... అలాంటి నన్ను పట్టుకుని నోటికొచ్చినట్టు వాగుతావా... పైగా రమ్మంటే రాను అంటావా?" అంటా తెగ రెచ్చిపోతుంటే సైకిలు మీద స్పీడుగా వెళ్లిపోతున్న కోముట్ల గోపాల్రావుగారి శీను సడన్ బ్రేకేసి " ఏంట్రా గొడవ ?"అన్నాడు.

"ఏం లేదులే...ఈ బెన్నిబాబుగాడి కూడా బయల్దేరేను," అన్నాను.

మాచారం, పులగుర్రా దాటేక అనుకున్నట్టే అయ్యింది. పెడపర్తి రేవుదాకా లాగించేకా వెనకాల కూర్చున్న నన్ను దిగమంటా అరిచి, "బాబ్బాబు అర్తమూరు వచ్చేదాకా నువ్వు తొక్కుదూ పిక్కల దగ్గర పట్టేసింది," అన్నాడు.

ఆ అర్తమూరు దాటేసి మండపేట వంతెనెక్కి దిగేకా తాపేశ్వరం ఊళ్లోకొచ్చేసేం. పోలిశెట్టి సత్తిరాజు గారి ఫేమస్ మిఠాయి కొట్లోకి తీసుకెళ్లి కొరికితే పాకం గుండెల మీద కారిపోయే మడతకాజాలు రెండు తినిపించేడు.

తొక్కుకుంటా ముందుకెళ్తున్న నేను, "ఇప్పన పాడు లాకుల్లో కాసేపు కూర్చుందారి," అంటే సరే పదమన్నాడు.

ఆ లాకుల్లో మొండిమీదున్న చెట్లకింద కూర్చున్న మాపక్కనించే వెళ్తున్న లాకు సూపర్నెంటుగారు ఆయన చేతిలో విడదీసున్న ఆంధ్రజ్యోతి వారపత్రిక చదూకుంటానే వెళ్లిపోతున్నాడు. అలా అయిదు నిమిషాలు కాదు పదినిమిషాలుగాదు అరగంటసేపు ఆ పత్రిక పట్టుకునే ఉన్నాయన అందులో ఉంది చదివేకా, అక్కడున్న ఇంకో చీడీమీద చదికిల బడిపోయున్న ఆయన ముఖంనిండా బోల్డంత ఆనందం.

అసలా పత్రికలో ఏం చదూతున్నాడా ఆయన అని దగ్గరకెళ్లి చూస్తే యద్దనపూడి సులోచనారాణి రాస్తున్న 'జీవన తరంగాలు' సీరియల్.

అప్పుడే అక్కడికొచ్చిన గంటాగళాస్, "అప్పుడే వచ్చేసిందా ఆంధ్రజ్యోతి? ఓసారిలాగిద్దురూ... జీవన తరంగాలు చదివేసి ఇచ్చేస్తాను," అంటా సూపర్నెంటు గార్ని బతిమాల్తుంటే, "ఇంకోసారి చదవాలెహె," అంటన్నాడాయన.

ఈళ్లిద్దరూ ఇంత ఎగబడున్నారు అంత బాగుంటదా ఆ సీరియలు అనుకుంటుండగా, "పదరా," అన్నాడు బెన్నిబాబు.

ద్వారపూడి వంతెనెక్కేటప్పటికి ఒకటే జనం. జట్కావాళ్లు, రిక్షావాళ్లతో సందడే సందడి. జంతికలూ, కొబ్బరి లస్కోరా, చెగోడీలూ, సొట్టలు పడ్డ సీవండి రేకు పళ్లాల్లో పెట్టుకుని అమ్మే కుర్రగాళ్లు ఆగిన బస్సుల్లో కెగబడిపోతున్నారు. మల్లెపూలు కనకాంబరం దండలమ్మే ఆడపిల్లలు బస్సుల కిటికీల దగ్గర వేలాడబడిపోతున్నారు.

గన్నేరుచెట్టు కింద కూర్చుని ఆంధ్రజ్యోతిలో సులోచనారాణి సీరియల్ చదూతున్న ఆ సామర్లకోట స్కూలు టీచరెక్కాల్సిన రెండు బస్సులు ఆవిడ కళ్ల

ముందునించే వెళ్లిపోతుంటే చూసి కూడా పట్టించు కోటంలేదా మనిషి.

అంతమంది అంతిదిగా చదూతున్న ఆ జీవన తరంగాలు సీరియల్లో ఏ మత్తుందో ఏ మాయుందో అర్థంగాటంలేదు నాకు.

ఈళ్లేగాదు రావులపాలెవెళ్లినా, రాజోలెళ్లినా పాల కొల్లెళ్లినా, పల్లకడియమెళ్లినా ఇలాగే చదూతున్నారు జనం.

ప్రతి ఇంట్లోనూ అలాగ ఆ ఆంధ్రజ్యోతి పత్రికలో ఆ సీరియల్ని పోటీపడి చదూతుంటే నేనూ రేపట్నుంచి సాయంత్రాలప్పుడు మా వూరి లైబ్రరీలో కెళ్లి చదవాలనేసుకున్నాను.

మా ఊరి కాలవకి అటుపక్కనించెళ్తే వచ్చే చెల్లూరు, వెంటూరు దాటేకా వచ్చే కురకాళ్లపల్లికి కుడి పక్కనున్న పొలాల మధ్యలో ఉన్న ఊరు కూర్మాపురం.

ఆ ఊరి బాపినీడు చౌదరిగారమ్మాయి మన్నె శాంతగారు పిల్లల్ని చదివించుకోడానికని రామచంద్ర పురంలో నక్కినోరి మేడమీద కాపురం పెట్టేరు.

నాకు బాగా పరిచయం.

ఆళ్ల మేడ ముందు సైకిలు స్టాండేసి మెట్లెక్కిన నేను ఆ శాంతగారి కోపం చూస్తా అలాగుండిపోయేను. ఎప్పుడూ గన్నేరు చెట్టైనకాల చందమామలా నవ్వుతా వుండే శాంతగారావేళలా ఎందుకలాగున్నారో ఏమాత్రం అర్థంగాటంలేదు.



కనపడ్డోళ్లందర్నీ తెగ తిట్టేస్తా చేతి కందినియ్యి విసిరికొట్టేస్తా వున్నావిడ, వంట చెయ్యలేదంటావేళ.

"ఎందుకండీ క్రిష్ణగారూ... ఎప్పుడూ నవ్వుతా వుండే శాంతగారెందుకిలాగున్నారూ?" అనడిగేను ఆవిడ భర్తని.

"ఏంలేదురా ఈవారం ఆంధ్రజ్యోతిలో ఆ సులోచనారాణి సీరియల్ రాలేదంట. అందుకూ ఇదంతా," అన్నారు.

"అవునా... అందుకా ఈ అల్లరీ!!... ఎందుకు రాలేదంటా పత్రికలో."

నవ్వేసినా కృష్ణచౌదరిగారు, "ఆ యద్దనపూడి సులోచనారాణిగారికి జ్వరం రావడంతో ఈవారం రాయలేదంట. ఆ పత్రిక ఎడిటోరియల్లో రాసేరు," అన్నారు.

అదంతా చూసిన నేను, కొన్నాళ్లుగా ఈ సీరియల్ గురించి చూస్తా వస్తున్న నేను ఏంటీ చిత్రం పత్రికలో పడ్డ ఆ సీరియల్‌కి ఎన్టీవోడి సినిమాకున్నంత క్రేజా! చాలా కొత్తగా వుందే చాలా చిత్రంగా వుందే! అసలం దులో ఏముంటుందో మొదటివారంనించే చదవాలి. రేపట్నుంచి సాయంత్రాలపుడు మావూరి లైబ్రరీకి వెళ్లి తీరాలి అని చాలా గట్టిగా నిర్ణయించేసుకున్నాను.

*

సంతలో కూరగాయల దుకాణవేసే ఉల్లి పాయల గంగిరెడ్డిగారి రెండో అబ్బాయి చంద్రారెడ్డి కూడా లైబ్రరీకి బయల్దేరేనా సాయంత్రం.

పెద్దకటకటాల హాల్లో పొడుగాటి బల్లలమీద కూర్చున్న జనాల చేతుల్లో ఆవేళ్టి పేపర్లున్నాయిగానీ ఆంధ్రప్రభ, పత్రికా, జ్యోతిల్లాంటి వారపత్రికలు కనిపించలేదు.

"అవన్నీ ఎక్కడండీ?" అంటే అంతా మేష్టారు, మేష్టారు అని పిల్చే ఆ లైబ్రేరియన్‌గారు నీళ్లు నముల్తు న్నారుగానీ సమాధానం సరిగా చెప్పలేకపోతున్నారు.

చీకటిపడ్డాకా కాలవ దగ్గరున్న చెల్లూరు వంతెన మీద కూర్చుంటున్నప్పుడు, "పాపం చెప్పడానికి

ఇబ్బందిపడ్తున్నారా లైబ్రెరీ మేష్టారు" అన్నాడు చంద్రా రెడ్డి.

"ఎందుకిబ్బందీ?" అన్నాను.

"ఎందుకంటే ఈ వారపత్రికలూ, కొత్తగా వస్తున్న యద్దనపూడి, కోడూరి కౌసల్యాదేవిలాంటోళ్ల నవలలూ ఊళ్లో పెద్దాళ్ల ఇళ్లకెళ్లిపోయి ఎప్పుడో వస్తున్నాయి. అదంతా చూస్తా కూడా ఏమీ అన్లేరీ మేష్టారుగారు," అన్నాడు.

ఈమధ్యకాలంలో ఆంధ్రజ్యోతిలో సీరియల్ జనం చదవడం చూసిన నా అనుభవాలు ఆ చంద్రా రెడ్డికి చెప్పి, "అది చదూదామనే నేను లైబ్రరీ కొచ్చింది," అన్నాను.

అతనే సమాధానం చెప్పకపోయేటప్పటికి సాయంత్రం ఆ లైబ్రరీ మేష్టార్ని కల్సి ఇదే చెపితే విన్నా యన, "మన లైబ్రరీ లోపల కొన్ని వేల పుస్తకా లున్నాయి. ఈ చుట్టుపక్కల గ్రామాల్లో ఏ లైబ్రరీలో లేనన్ని పుస్తకాలు. ఊళ్లో కెళ్లిన కొత్త పుస్తకాలొచ్చేలోగా, ఆ పుస్తకాలెందుకు చదవకూడదు నువ్వు," అన్నారు.

'బానే వుంది ఈయన చెప్పింది,' అను కుంటుంటే, "నువ్వు లోపలికెళ్లి చూసుకో రెండు నిమిషాల్లో నేనొచ్చి ఏ బీరువాలో ఎవరి పుస్తకాలు న్నాయో చెపుతాను," అన్నారు.

'సరే' అనుకుంటా జనం చదువుకుంటున్న ఆ హాలు మధ్యలో వున్న తలుపు తెరుచుకుని లోపలికెళ్తే ఆ పెద్ద పెద్ద గదుల్లో వున్న ఆ బీరువాల్నిండా పుస్తకాలే పుస్తకాలు. ఆ గదుల కవతలున్న హాల్లో వున్న బీరువా ల్లో కూడా పుస్తకాలే.

ఇన్ని పుస్తకాలేంట్రా బాబూ అనుకుంటుండగా వచ్చిన మేష్టారు ఏ బీరువాలో ఏ రచయిత పుస్తక ముందో చెప్తుంటే, "మీరు చెప్తున్నట్టు ముందీ పుస్తకాలు పట్టుకెళ్తాను. బయటికెళ్లిన కొత్త పుస్తకాలు వచ్చిన వెంటనే ముందు నాకు ఇవ్వాలి మేష్టరుగారూ," అన్నాను.

అదోలాగ నవ్వేసిన మేష్టారుగారు, 'అలాగే' అన్నారు.

"మీకు మంచిది అనిపించిన పుస్తకం ఏదన్నా ఇవ్వండి మేష్టారుగారు," అన్నాను.

కిటికీ దగ్గర బీరువా కిందున్న వరసలోంచో పుస్తకం తీసి నాకిస్తా, "ఇది తెన్నేటి హేమలతగారు రాసిన పిచ్చివాళ్ల స్వర్గం నవల," అన్నారు.

"బావుంటదాండీ?" అన్నాను.

"మహా అందగత్తె అయిన మాయ అనే ఒక మ్మాయి ఆ సిటీలో తిరుగుతా వుంటుంది. ఒక శిల్పి అచ్చం ఆ అమ్మాయిలాంటి చిన్ని బొమ్మని తయారు చేసి ఆ మాయ ఆత్మని ఆ బొమ్మలో పెట్టేస్తాడు.

"ఏళ్లు పూళ్లు గడుస్తుంటాయి.ముసలితనం బొమ్మకొస్తుంది తప్పమాయకి రాదు. విచ్చలవిడి శృంగార జీవితం అనుభవిస్తున్న ఆ మాయ నిండు యవ్వనంతో అలాగే వుండిపోతుంది.

"కానీ ఆమెతో పాటు ఉన్నోళ్లంతా ముసలోళ్లయి పోతుంటారు.

"తన జీవిత భాగస్వామి కోసం ఎన్నేళ్లనించో వెతుకుతున్నా మాయకి ఒకరోజు ఒకచోట కనిపించిన ఒక అందమైన అబ్బాయి చాలా నచ్చుతాడు. ఇంత అందగాడ్ని నా జన్మలో చూళ్లేదు. ఇతనే నా లైఫ్ పార్టనర్ అని చాలా ఊహించుకుంటా వుంటుంది. కానీ, కొద్ది రోజులకి తెలుస్తుంది. అతనెవరో కాదు తన కొడుకు అని.

"ఆ రాత్రి కాళికాదేవి ఆలయంలోకి ఆ బొమ్మని తీసుకెళ్లినమాయ దాన్ని అమ్మవారి ముందు బద్దలు కొట్టేస్తే పెద్ద కాంతి తనలోకొస్తుంది. తర్వాత తను పండు ముసల్దయి పోతుంది."

ఆ నవల పట్టుకెళ్లి చదివిన నేను మర్నాడు రాత్రి చెల్లూరు వంతెన మీదికొచ్చేను. ఆ వేళ పౌర్ణమి. గాలి చల్లగా వీస్తుంది. వెడల్పాటి గోదావరి కాలవ కింద నించి ముగ్గుపడవ ఒకటి జాయిగా వెళ్తుంది. దిగువలో వున్న నిద్రగన్నేరు చెట్టు కింద ఆ రాత్రికి మకాం వేసిన గంగిరెడ్డోళ్ల మనిషి ఇటుకల పొయ్యి మీద అన్నం వండేసి, పుల్లటి చేపల పులుసు కాస్తుంది.

దిగువలోంచి నడుస్తా వస్తున్న లైబ్రరీ మేష్టారు నన్ను పలకరించి, "నవల చదివేవా?" అన్నారు.

"చదివేనండి," అన్నాను.

"నీకేం అర్థవయ్యింది?" అన్నారు.

"నాకేదో అర్థవయిందిగానీ మీరు చెప్పండి మేష్టారుగారూ," అన్నాను.

"సృష్టికి ఎదురెళ్లకూడదు."

"అర్థమైందండి... రేపు ఇలాంటిది ఇంకోటివ్వండి," అన్నాను.

"సరే," అంటా కాలవ దిగువలోకెళ్లిపోయేరా మేష్టారు.

ఆ మర్నాటి సాయంత్రం లైబ్రరీకి బయల్దేరుతుంటే పొద్దుట్నుంచీ మబ్బుల్తో ఈదురుగాలుల్తో ఉన్న వాతావరణంలో కుండపోత వర్షం... ఆ నవల గురించే ఆలోచన్లు... నిజమే సృష్టికి ఎదురెళ్తే ఎంత గందరగోళం అనిపించింది.

"'అరణ్యక' అనే ఈ బెంగాలీ నవల భారతీయ సాహిత్యంలో అజరామరంగా నిలబడిపోయే నవల. పథేర్ పాంచాలీ నవలారచయితగా చాలా పాపులరయిన బిభూతి భూషణ్ బంధోపాధ్యాయ రాసిన అపురూపం ఈ నవల. నానాటికీ అంతరించిపోతున్న అరణ్యాలూ, కనుమరుగైపోతున్న మన జీవనం గురించి ఇంత హృద్యమైన నవల మన సాహిత్యంలో మరోటి లేదనే చెప్పాలి," అన్నారు మేష్టారు.

దాన్నింటికి పట్టుకెళ్లి చదవడం మొదలెట్టిన నేను ఆ లైబ్రరీ మేష్టారు చాలా తక్కువ చెప్పేరనిపించింది.

తగళి శివశంకర్ పిళ్లై చెమ్మీన్, చలం అమీనా, బీనాదేవి పుణ్యభూమీ కళ్లు తెరు, పిలకా గణపతిశాస్త్రి విశాలనేత్రాలు లాంటి పుస్తకాలచ్చిన మేష్టారు, "ఊళ్లో పెద్దల ఇళ్లకెళ్లిన యద్దనపూడి, కోడూరి కౌసల్యాదేవిల పుస్తకాలు వచ్చినియ్యి ఫస్టలో అడిగేవుగదా?" అన్నారు. వద్దన్నట్టు నవ్వేను.

"అదేంటి ఆ పుస్తకాలూ వారపత్రికల కోసమే గదా లైబ్రరీ కొచ్చేనన్నావ్?" అన్నారు.

"నిజమే అవి లేక ఇన్ని మంచి పుస్తకాలు చదవగలిగేను," అంటా నేను రాసిన మొట్టమొదటి కథ పడ్డ పత్రిక చూపించి, "యద్దనపూడి సులోచనారాణిగారి జీవనతరంగాలు సీరియల్ వస్తున్న ఆ ఆంధ్రజ్యోతిలోనే వచ్చిందీ కథ."అన్నాను.

"అరే!" అంటా దాన్ని నా చేతిలోంచి తీసుకుని పేజీలు తిరగేస్తున్నారా లైబ్రరీ మేష్టారు.

"నేనీ కథ రాయడానికి మీరిచ్చిన పుస్తకాలే ప్రేరణ," అనేటప్పటికి ఆశీర్వదిస్తా నా తల మీద ఆయన కుడిచెయ్యి పెట్టారు.

*

ఆ తర్వాత మద్రాసు సినిమా ఫీల్డ్ కెళ్లిపోయిన నేను అక్కడ తెలుగు పుస్తకం చదువుతున్నప్పుడల్లా మా ఊరైన పసలపూడిలో పుస్తకాలతో నిండిపోయున్న ఆ చీకటి గదుల లైబ్రరీ, బక్కపల్చగా పొడుగ్గా వుండే లైబ్రరీ మేష్టారే గుర్తుకొచ్చేవారు.

మద్రాసు పాండీబజార్లో ఎప్పుడూ పరిమళాలు జల్లే పూలమార్కెట్టులో కుడిపక్కకి తిరిగితే ఆరుద్ర గారిల్లు. లోపలకెళ్తే వారి లైబ్రరీ. దాన్ని చూసిన నాకు మా పసలపూడి లైబ్రరీ గుర్తుకొచ్చింది.

అణ్ణానగర్లో జగ్గయ్యగారింటి కెళ్లినప్పుడు లైట్ల వెలుగులో ఆయన లైబ్రరీ చూస్తున్న నాకు చీకటి గదుల్లో వున్న మా పసలపూడి లైబ్రరీ గుర్తుకొచ్చింది.

'జేగంటలు' సినిమాకి డైలాగ్ రైటర్ ఆత్రేయ గారు.

ఆ సిన్మా స్క్రిప్ట్ అసిస్టెంట్‌గా ఆయన దగ్గర పని చేసిన నేను రాత్రనకా పగలనకా వారింటికి తిరుగుతున్నప్పుడు ఆయన లైబ్రరీలో పుస్తకాలు తిరగేస్తుంటే, "చదివే అలవాటుందేంట్రా నీకు?" అన్నారు.

"మా పసలపూడి లైబ్రరీలో ఏవో కొన్ని చదివేనండి" అన్నాను.

"శాంపిల్ కి ఒకటి చెప్పు" అన్నారు.

"రవీంద్రనాథ్ ఠాగూర్... క్షుదిత పాషాణాలు" అన్నాను.

"కథేంట్రా?" చెప్పేను.

"బాగుంది.... అదేంటోగానీ ఈమధ్య పుస్తకం తీసి రెండు పేజీల మేటర్ చదివితే నిద్ర ముంచుకొచ్చే స్తందిరా.... అయితే మీ ఊరి లైబ్రరీలో మంచి పుస్తకా లున్నాయన్న మాట," అన్నారు.

"చాలా ఉన్నాయి సార్... మా చుట్టుపక్కల పల్లెటూళ్లల్లో ఏ లైబ్రరీలో లేనన్ని మంచి పుస్తకాలు మా వూరి లైబ్రరీలో వున్నాయండీ," అన్నాను.

"అలాగా" అని కళ్లు మూసుకున్న ఆయన, "చదవాలి... చదవకుండా ఏ రైటరూ, డైరెక్టరూ బతక లేడు," అంటా డన్‌హిల్ సిగరెట్ అంటిస్తే నేను ఆయన చెప్పేవి వింటా ఆయన్నే చూస్తున్నాను.

"మీ పసలపూడి వెళ్లి కొన్ని పుస్తకాలు చదువు కుని వచ్చేద్దాం. మరెప్పుడు తీసుకెళ్తావ్?" అన్నారు.

"మా ఊరు నిజంగా మీరొస్తారాండీ గురువు గారూ?" అన్నాను.

"సరస్వతీదేవి ఎక్కడుంటే అక్కడికి మనం వెళ్లాలి గదరా?" అన్నారు.

అక్కడ్నించి ఎక్కడ కనపడ్డా, "మీ ఊరి లైబ్రరీ కెప్పుడెళ్దాంరా?" అంటా నవ్వేవారు.

రేవతీ, వెంకటేష్ యాక్ట్ చేస్తున్న 'ప్రేమ' సినిమాకి మ్యూజిక్ ఇళయరాజా. లిరిక్స్ ఆత్రేయగారు. అప్పటికి డైరెక్టరయిపోయిన నేను రాజాగార్ని కలవడానికి ప్రసాద్ (డీలక్స్) థియేటర్ కెళ్లినప్పుడు అదే డన్‌హిల్ సిగరెట్ కాలుస్తా థియేటర్ బయట నిలబడ్డ ఆత్రేయగారు నన్ను చూసి, "ఏరా ఎలాగున్నావ్?" అన్నారు.

నవ్వేసి, పర్లేదన్నట్టు తలూపేను.

పక్కనున్న మనిషికి నన్ను చూపెడతా, "నన్ను గురువుగారూ అంటుంటాడు. డైరెక్టరయి ఈ ఇళయ రాజా మ్యూజిక్‌లో ఇన్ని సినిమాలు చేస్తున్న వీడు, ఒక్క పాట కూడా ఇవ్వలేదండీ నాకు," అన్నారు.

నవ్వేసి ఆ థియే, "మీ పసలపూడి లైబ్రరీ కెప్పు డెళ్లాంరా?" అంటుంటే థ్రిల్లయి నిలబడిపోయేను.

ఎంత గుర్తుపెట్టుకున్నారీయన!

❋



ఊళ్లో అంతా 'లైబ్రరీ మేష్టారు' అంటారు తప్ప ఆయన పేరు మిర్తిపాటి కామేశ్వరశర్మ అని ఎవరికీ తెలీదు.

ఆ కామేశ్వర శర్మగారు చనిపోయేరన్న వార్త విన్న నేను కాసేపలాగుండిపోయేను. ఆయన మాటలూ ఆయన్తో పాటు రాత్రుళ్లు చెల్లూరు వంతెన ఎక్కడాలూ, రాంపురం రాజుగారి హాల్లోకి దసరాబుల్లోడు సినిమా వచ్చినప్పుడు మేమిద్దరం ఆ వెన్నెల రాత్రి నడుచు కుంటా సెకండ్ షో కెళ్లిరావడాలూ అన్నీ గుర్తొచ్చి నియ్యి. ఆ మేష్టార్ని తల్చుకోడం తప్ప ఈ మెడ్రా సొచ్చేకా ఆయన్ని చూడ్డానికెప్పుడెళ్లేననీ?


మేష్టారి ఫొటో లేదంట వాళ్లింట్లో. నా దగ్గరున్న ఫొటో ఫ్రేమ్ కట్టించి మద్రాసునించి పంపిస్తే చాలా సంబరపడ్డారాళ్లింటిల్లపాదీ.

చాలాకాలం తర్వాత పసలపూడి వెళ్లిన నేను ముందు లైబ్రరీ ఉన్న పంచాయితీ ఆఫీసు దగ్గర కెళ్లాను. కానీ, అదక్కడ లేదు.

దాని చోటులో పాల సత్తిరెడ్డిగారి అబ్బాయి ఇల్లుంది. ఇప్పుడు పంచా యితీ ఆఫీసు కొత్త



**సాయికృతి నరిశెట్టి**
చందానగర్, హైదరాబాద్



సంతపేటలోకి మారిందంటే అక్కడికెళ్లి అందులో వున్న లైబ్రరీ లోపలకెళ్లేను.

హాల్లో పేపర్లు చదూకుంటున్న ఆ నలుగురు ముసలోళ్లనీ దాటుకుంటా లోపలికెళ్లి చూసిన నేను... షాకై కిందపడిపోవాల్సిందే ద్వారబంధం పట్టుకు నాగేను.

అన్నేసి పుస్తకాల బీరువాలుండే ఆ లైబ్రరీలో... ఒకేఒక్క పాత బీరువా ఉంది. దాంట్లో నలిగిపోయి, అట్టలూడిపోయిన ఆనాటి పుస్తకాలు.

ఇప్పుడు లైబ్రేరియన్, మేష్టారి మనవడు, పేరు (మిర్తిపాటి కామేశ్వరశర్మ ) కామేష్ అంట.

అతన్ని పిల్చి, "చాలా పుస్తకాల బీరువాలుండాలి ఏమయ్యినియ్యి?" అన్నాను.

"నేనొచ్చేటప్పటికి ఈ ఒక్క బీరువా మట్టుకే ఉందండి," అన్నాడు.

చదూకుంటున్న పేపరు బల్లమీదేసి మామధ్య లోకొచ్చిన నల్లమిల్లి బల్లీరెడ్డి అనే ఆ ముసలతను, "ఆ పుస్తకాలన్నీ బయట ఎవరెవరి ఇళ్లకో ఎళ్లినియ్యిగానీ మళ్లీ ఎనక్కిరాలేదు. మిగిల్నియ్యి ఎండకీ వానకీ తడిసి ముద్దయినియ్యి, చెదలు పట్టేసి పాడుం అయినియ్యి. ఎప్పుడో ఈ వూరొదిలిపెట్టెల్లిపోయి, ఇప్పుడు దిగడ్డ నువ్వు బానే అడుగుతున్నావుగానీ బాబా... అసలిప్పుడు పుస్తకాలు ఎవడు చదూతున్నాడనీ??" అని సణుక్కుంటా వెళ్లిపోతుంటే ఒంటరిగా మిగిలిపోయినా పుస్తకాల బీరువానే చూస్తా ఉండిపోయేన్నేను.




HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS

AROUND THE WORLD
SHIPPING

**3-5 Days Door to Door Delivery**

Medicines | Food Items | Clothes | Gift Items | And Many More

CALL US NOW AT
**+1 (470) 384-9581**

HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS



శ్రీ అట్లూరి & జలపతి

# మెల్లగా మేల్కొన్న టాలీవుడ్!

**కరోనా ప్రపంచాన్ని మార్చింది. అలవాట్లు అన్నీ అటు ఇటు అవుతున్నాయి. జీవనశైలి మారుతోంది... వ్యాపారం రూపాంతరం చెందుతోంది. సినిమా చూసే స్థానం, తీసే విధం మునుపటిలా ఉండదు. ఇది గ్లోబల్ ఫినామినా. దీన్ని బాలీవుడు ముందే అర్థం చేసుకొంది. అందుకే, 'దిల్ బేచారా', 'గుంజన్ సక్సేనా' వంటి పెద్ద సినిమాలు ఓటిటిలో విడుదలయ్యాయి. థియేటర్ రూట్‌ని వదిలేసుకున్నాయి. త్వరలోనే అక్షయ్ కుమార్ నటించిన 'లక్ష్మీబాంబ్' కూడా డిజిటల్ ప్లాట్‌ఫారం పైనే పేలనుంది.**

## లేట్‌గా లేటెస్టుగా

టాలీవుడ్ అన్ని విషయాల్లోనూ ఎప్పుడూ లేట్. ఓటిటిలో డైరెక్ట్‌గా రిలీజ్ చెయ్యడం ఎంతవరకు కరెక్ట్ అని ఆరు నెలలు తాపీగా ఆలోచించి ఇప్పుడు నిర్ణయం తీసుకొంది. ఇక ఇప్పుడు వరద ప్రవాహం మొదలు. నాని, సుధీర్ బాబు హీరోగా నటించిన వి సినిమాతో ఈ ట్రెండు షురూ కానుంది. ఇంతకు ముందు ఉమామహేశ్వర ఉగ్రరూపస్య, 47 రోజులు, కృష్ణ అండ్ హిజ్ లీల, భానుమతి రామకృష్ణ, జోహార్, మెట్రో కథలు వంటి చిన్న చిత్రాలు మాత్రమే డైరెక్ట్‌గా డిజిటల్ రిలీజ్ అయ్యాయి.

మిడిల్ రేంజ్ హీరోల చిత్రాలు, 20, 30 కోట్ల బడ్జెట్‌తో తీసిన సినిమాల విషయంలో డేర్ చెయ్య లేదు.

కానీ సమీప భవిష్యత్‌లో థియేటర్లు ఓపెన్ కావడం కష్టం. ఒకవేళ అవి తెరుచుకున్నా... జనం ఎగబడి థియేటర్‌కి రావడం అనేది జరగదు. ఎన్నో ప్రతికూల పరిస్థితులున్నాయి థియేటర్ వ్యాపారానికి. అది టాలీవుడ్ నిర్మాతలకు లేట్‌గా వెలిగింది. అందుకే... ఇప్పుడు ఫాస్ట్‌గా డిజిటల్ కంపెనీలతో ఒప్పందాలకు ఎగబడుతున్నారు.

దిల్‌రాజు తనకున్న బ్రాండ్ నేమ్, నానికున్న క్రేజ్‌ని పర్ఫెక్ట్‌గా యూజ్ చేసుకొని... వి సినిమాని అమెజాన్ ప్రైమ్‌కి 30 కోట్ల రూపాయలకు అమ్మేశాడు. అంటే... అతనికి నష్టంలేదు. ఎంతోకొంత లాభం కూడా వస్తుంది. ఇది మంచి రేట్. సినిమా ఆడుతుందా, లేదా అనే టెన్షన్ లేదు. మార్చినెలలోనే ఈ సినిమా థియేటర్‌లో రిలీజ్ కావాలి. ఆరునెలల తర్వాత అయినా మంచి డీల్ లాగగలిగారు రాజు.

ఎన్నాళ్లుగానో నలుగుతున్న అనుష్క నటించిన నిశ్శబ్దం కూడా థియేటర్‌లో రిలీజ్ కాబోవడం లేదు. మొన్నటి వరకు డైరెక్ట్ డిజిటల్ వార్తలను తోసిపుచ్చింది ఈ టీమ్. ఫైనల్‌గా అమెజాన్ ప్రైమ్ వీడియోకు మంచి లాభసాటి మొత్తానికి అమ్మేశారు నిర్మాతలు. దాదాపు





20 కోట్ల బడ్జెట్‌తో అనుష్కలాంటి పెద్ద హీరోయిన్ నటించిన మూవీ కూడా ఓటిటికే ఓటు వెయ్యడంతో... టాలీవుడ్ లో ఈ ట్రెండ్ ఊపందుకున్నట్లే.

కీర్తి సురేష్ హీరోయిన్‌గా మహేష్ కోనేరు నిర్మించిన మిస్ ఇండియా కూడా ఇదే బాట పట్టనుంది. సాయిధరమ్ తేజ్ నటిస్తోన్న సోలో బ్రతుకు సో బెటర్, రామ్ నటించిన రెడ్ సినిమాలు ఇంకా ఈ నిర్ణయం తీసుకోలేదు కానీ ఈ సినిమాల నిర్మాతలు కూడా ఆల్రెడీ స్ట్రీమింగ్ కంపెనీలతో సిట్టింగ్ వేశారు. అంటే బండెనక బండి కట్టి పోదాం ఓటిటికాడికి అంటూ మిడిల్ రేంజ్ సినిమాలు అన్ని వరుస కడుతున్నాయి.

## పెద్ద సినిమాలు వర్కవుట్ కాలేవు!

బాలీవుడ్‌లో అక్షయ్‌కుమార్ లాంటి పెద్ద హీరో నటించిన చిత్రాన్ని 100 కోట్లకు పైగా అమౌంట్ చెల్లించి రిలీజ్ చేస్తోంది ఒక ఓటిటి సంస్థ. కానీ తెలుగు సినిమాలకు వచ్చేసరికి అంత పెద్ద మొత్తం ఇచ్చేందుకు ఒప్పుకోవడం లేదు. 30, 40 కోట్ల రూపాయలకు కాప్ పెట్టేశాయి. రీజనల్ చిత్రాల మార్కెట్ అంతే అని తేల్చేశాయి. అంటే అంతకుమించి చెక్ రాయలేవు. అందుకే తెలుగులో పెద్ద హీరోల సినిమాలేవీ ఓటిటి వైపు చూపు వెయ్యవు, వెయ్యలేవు.

పవన్ కళ్యాణ్ నటిస్తోన్న వకీల్ సాబ్ ఈ ఏడాది విడుదల కాబోవడం లేదు. ఎందుకంటే... థియేటర్‌లో విడుదల తప్ప మరో మార్గం లేదు. థియేటర్లు ఇప్పట్లో ఓపెన్ కావు కాబట్టి వకీల్ సాబ్ వచ్చే ఏడాదికి తన సినిమాని వాయిదా వేసుకున్నాడు. చిరంజీవి ఆచార్య, అల్లు అర్జున్ పుష్ప, మహేష్‌బాబు సర్కార్ వారి పాట, ప్రభాస్ రాధేశ్యామ్ ఏకంగా షూటింగ్ డేట్స్‌ని డిసెంబర్ వరకు వాయిదా వేశాయి అంటే కారణం ఇదే.

## ఓటిటి వర్సెస్ థియేటర్స్!

నెట్‌ఫ్లిక్స్, అమెజాన్, హాట్‌స్టార్ వంటివి థియేటర్లకు ప్రత్యామ్నాయం అవుతాయా? ఇంతకు ముందు చెప్పినట్లు పెద్ద హీరోల సినిమాలు డైరెక్ట్‌గా డిజిటల్ రిలీజ్‌లు కానంత వరకు థియేటర్లకు ఢోకా ఉండదు. అయితే... రాబోయే రోజుల్లో చిన్న సినిమాలను ఎవరూ థియేటర్‌కి వెళ్లి చూడరు అని అంటున్నారు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్. ఆయన అంతా 'లో' బడ్జెట్ కంటెంట్ మాత్రమే ఉన్న 'అహ' అనే ఒక డిజిటల్ యాప్‌ని రన్ చేస్తున్నారు.

"థియేటర్‌లు మనుగడ సాగిస్తాయి. కానీ ఓటిటిలు ఇప్పుడు పూర్తిగా నిలదొక్కుకున్నాయి. జనం అలవాటు పడిపోయారు. పెళ్లిచూపులు వంటి మల్టీప్లెక్స్ కంటెంట్ మూవీస్ ఇక థియేటర్లో విడుదల కావు. వాటికి బెస్ట్ బేస్ ...డిజిటల్ ప్లాట్ ఫార్మ్." ఇది అల్లు అరవింద్ అభిప్రాయం.

దాదాపుగా దిల్‌రాజు ఇదే మాట అంటున్నారు. ఆయన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో థియేటర్లు కూడా నడుపుతున్నారు. తెలుగు సినిమారంగంలో లీడింగ్ డిస్ట్రిబ్యూటర్. డైరెక్ట్‌గా ఓటిటిలో రిలీజ్ చెయ్యడం ఈ ఏడాది వరకే పరిమితం అని చెప్తున్నారు. ఇప్పుడున్న ప్రత్యేక పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తోంది అనేది ఆయన మాట.

అయితే, దిల్ రాజు కూడా డిజిటల్ కంపెనీల కోసమే కొత్తగా 2021లో ఒక ఐదు చిన్న చిత్రాలు రిలీజ్ చేస్తారట డిజిటల్ స్ట్రీమింగ్ కంపెనీల్లో. థియేటర్ల కోసం పెద్ద సినిమాలు, మీడియం రేంజ్ చిత్రాలు. సో... టాలీవుడ్ లేట్‌గా అయినా మారిన పరిస్థితులను అర్థం చేసుకుంటోంది.



# సినీ సమీక్ష

శ్రీ అట్లూరి




*తారాగణం*
**నాని, సుధీర్‌బాబు, నివేదా థామస్, అదితిరావు హైదరి, వెన్నెల కిషోర్ తదితరులు**

*దర్శకత్వం*
**మోహనకృష్ణ ఇంద్రగంటి**

**విడుదల తేదీ:** సెప్టెంబర్ 5, 2020
**వేదిక:** అమెజాన్ ప్రైమ్ వీడియోస్

లాక్‌డౌన్ తర్వాత ఓటీటీలో రిలీజైన మొట్టమొదటి పెద్ద సినిమా 'వి'. ఈ సినిమాపై మొదటినుంచి భారీ అంచనాలున్నాయి. ఎందుకంటే నాని-సుధీర్‌బాబు చేసిన మల్టీస్టారర్ కావడం, సమ్మోహనం తర్వాత ఇంద్రగంటి తీసిన సినిమా కావడం, మరీ ముఖ్యంగా నిర్మాత దిల్‌రాజు నుంచి వస్తున్న సినిమా అవడం. ఈ కారణాల వల్ల అంచనాలు పెంచిన ఈ సినిమా స్ట్రీమింగ్‌కు వచ్చిన తర్వాత మాత్రం ఆ అంచనాల్ని అందుకోలేకపోయింది. ఈ సినిమా ఎందుకు ఓటీటీ ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయిందో తెలుసుకునే ముందు, అసలు ఈ సినిమాలో ఏముందో చూద్దాం.

డీసీపీ ఆదిత్య (సుధీర్‌బాబు) సక్సెస్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా పేరు తెచ్చుకుంటాడు. ఇంకా చెప్పాలంటే అతడికి సెలబ్రిటీ స్టేటస్ వచ్చేస్తుంది. ఇంతలో సడెన్ గా ఆదిత్య లైఫ్‌లోకి విష్ణు (నాని) ఎంటరవుతాడు. వరుసగా హత్యలు చేస్తూ, ఆదిత్యనే సవాల్ చేస్తాడు. ఈ ఛాలెంజ్‌ను పర్సనల్‌గా తీసుకున్న ఆదిత్య, విష్ణును పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. ఇంతకీ ఆదిత్య, విష్ణును పట్టుకున్నాడా లేదా? ఆదిత్యకు అపూర్వ (నివేత థామస్) నుంచి ఎలాంటి సహకారం లభించింది? విష్ణుకు, సాహెబా (అదితిరావు)కు ఉన్న సంబంధం ఏంటి? విష్ణు, ఆదిత్యనే ఎందుకు టార్గెట్ చేశాడు? లాంటివన్నీ సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు ఓ చిన్న విషయం బయటపెట్టాడు. ఈ కథను దాదాపు 15 ఏళ్ల కిందటే రాసుకున్నాడట. కాకపోతే అప్పుడు సరైన నటీనటులు దొరక్క, టెక్నాలజీ అందుబాటులో లేక చేయలేదని చెప్పుకొచ్చాడు. అవును... దర్శకుడు నిజమే చెప్పాడు. ఈ కథ అప్పటిదే. అప్పటికంటే ముందు, ఆ తర్వాత కూడా ఈ టైపు కథలు చాలానే వచ్చాయి. ఇలాంటి రొటీన్ కథతో నాని, సుధీర్ బాబును ఒప్పించడమే ఒక విశేషం.


కథలో కొత్తదనం లేకపోవడం అనేది కొత్త విషయం కాదు. దాదాపుగా మాస్ సినిమాలు తీసే దర్శకులు చేసే పని అదే. కానీ 'డిఫరెంట్' డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న ఇంద్రగంటి నుంచి ఇది ఊహించలేం. 'కథ పాతది అయినప్పుడు కొత్తగా చెప్పాలి. కథ

కొత్తది అయినప్పుడు జనానికి కన్విన్సింగ్‌గా చెప్పాలనేది సినిమా సూత్రం. కానీ ఇంద్రగంటి ఆ సూత్రాన్ని మరిచినట్లున్నాడు. ఈ సినిమాలో విలన్ ఎవరో తెలుసా... ప్రెడిక్టబిలిటీ. అవును, అదే ఈ సినిమాకి మెయిన్ మైనస్.

ఒక సాదాసీదా రొటీన్ రివెంజ్ డ్రామాకి హీరో-విలన్ ఛాలెంజ్ చేసుకునే ఎలిమెంట్‌ను జోడించాలని దర్శకుడు విశ్వప్రయత్నం చేశాడు. కానీ విలన్ సవాళ్లు విసరడం, దాన్ని హీరో ఛేధించడం లాంటివి ఏమాత్రం ఆసక్తి కలిగించకపోగా చివరికి వచ్చేసరికి విసుగు తెప్పిస్తాయి. నిజానికి మొదటి 40 నిముషాలు ఆసక్తిగానే సాగుతుంది. సినిమాలో నాని పాత్ర 15 నిమిషాల తర్వాత ఎంట్రీ ఇస్తుంది. ఆ తర్వాత మరో 30 నిముషాలు ఎంగేజింగ్‌గానే సాగుతుంది. ఆతర్వాత సా...గు...తుంది ఎటువంటి ట్విస్టులు లేకుండా.

పైగా మొదట సుధీర్‌బాబును సూపర్ కాప్‌గా (సినిమా స్టార్టింగ్‌లో చాలా బిల్డప్ సీన్స్ ఉంటాయి లెండి) చూపించి, ఆ తరవాత ఆ పోలీసాఫీసర్ కూడా క్లూస్‌ను ఛేధించలేక, సైకాలజీ చదివిన అపూర్వ అనే స్టూడెంట్‌ను ఆశ్రయించడం మరింత హాస్యాస్పదం అనిపిస్తుంది.

ఇంద్రగంటి సినిమాలకు సన్నివేశాలు, ఎమోషన్లే బలం. ఆయన గత సినిమాలు చూస్తే ఈ విషయాన్ని ఎవరైనా ఒప్పుకొని తీరాల్సిందే. తన బలాల్ని పక్కన పెట్టి ఇంద్రగంటి తీసిన సినిమా ఇది. అసలే రొటీన్ కథ కావడం, దానికి తోడు బలమైన సన్నివేశాలు పడకపోవడంతో తేలిపోయింది. దీనికితోడు ఎక్కడా ఎమోషన్ కనెక్ట్ అవ్వలేదు. హీరో-విలన్ కాన్ఫ్లిక్ట్, నాని-అదితి బాండింగ్, సుధీర్-నివేత కెమిస్ట్రీ... ఇలా ఏదీ ఎమోషనల్‌గా టచ్ చేయదు. చివరికి అనాధాశ్రయం ఎపిసోడ్ కూడా హృదయాన్ని తాకకపోవడం ఈ సినిమాకు మైనస్ (ఇది డైరెక్ట్‌గా 'గజినీ' సినిమా ఎపిసోడ్). దీనికితోడు లవ్ ట్రాక్ విషయంలో ఇంద్రగంటి చాలా స్ట్రాంగ్ అనుకునే జనాలకు కూడా ఈ సినిమా పెద్ద షాక్.



ఉన్నంతలో ఈ సినిమాలో ఆకట్టుకునే అంశం ఏదైనా ఉందంటే అది నాని-సుధీర్‌బాబుల నటన మాత్రమే. నాని టెర్రిఫిక్‌గా నటించాడు. ఇక సుధీర్ బాబును సూపర్ కాప్‌గా బాగా చూపించాడు దర్శకుడు. తను సాధించిన సిక్స్ ప్యాక్ బాడీని సుధీర్ బాబు ఈ సినిమా ప్రారంభంలో బాగానే వాడుకున్నాడు. నివేత ఈ సినిమాకు పెద్ద మైనస్ కాగా... చేసింది చిన్న పాత్రే అయినప్పటికీ అదితిరావు పాత్ర కథకి కీలకమే.

టెక్నికల్‌గా ఈ సినిమా ఉన్నంతలో స్ట్రాంగ్‌గా ఉంది. విందా సినిమాటోగ్రఫీ మెయిన్ ఎస్పెట్. సినిమా చాలా రిచ్‌గా ఉంది. ప్రతి విజువల్‌లోనూ పెద్ద సినిమా గ్రాండ్‌నెస్ ఉంది. దానికి కారణం విందా ఫొటోగ్రఫీ. కాపీలా అనిపించినప్పటికీ తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాలో లీనమయ్యేలా చేసింది.

ఓవరాల్‌గా ఎలాంటి అంచనాలు పెట్టుకోకుండా సినిమా చూస్తే ఏదోలా పర్వాలేదనిపిస్తుంది.. కాకపోతే ఈ లాక్‌డౌన్ టైమ్‌లో మలయాళం, ఇతర భాషల సూపర్ కంటెంట్‌కు అలవాటుపడిన ప్రేక్షకుడికి ఇది కనెక్ట్ అవ్వడం కష్టమనే చెప్పాలి. మరి ముఖ్యంగా ఇంద్రగంటి నుంచి ఇలాంటి వీక్ రైటింగ్ మూవీ అస్సలు ఊహించలేం కదా.

*రేటింగ్ - 2.5/5*

UNDAVALLI
CONSTRUCTIONS


# PAY 10% NOW

## 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



**JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT**

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports






Design By CREATIVEETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io